

## నేడు భువనగిరి, సూర్యాపేట జిల్లాలో మంత్రి జూపల్లి పర్యటన

బౌద్ధ క్షేత్రాల సంరక్షణ, పునరుద్ధరణ పనులు ప్రారంభించనున్న మంత్రి.. భువనగిరి పర్యాటక అభివృద్ధి పనుల పర్యవేక్షణ

2లో


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 22, జూన్ 2026 16 పేజీలు






వ్యాధుల నిర్మూలనకు దివ్య ఔషధం.. ఆసనాలతో ఎన్నో ఉపయోగాలు

# అంతటా ఆసనాలు

## ఆరోగ్యానికి చిరునామా యోగా

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) వయస్సుతో నిమిత్తం లేదు. మంచి ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. వివిధ రోగాలను దూరం చేస్తుంది. మానసిక, శారీరక ప్రశాంతతను కల్పిస్తుంది. ఊపిరికి బలం. మానవుల జీవితంలో ప్రతి దశలో ప్రభావాన్ని చూపుతుంది. ఆరోగ్య సమస్యలు అధిగమించేందుకు తోడ్పడుతుంది. మంచి ఆరోగ్యానికి చిరునామా. ఒత్తిడిని అధిగమించేందుకు వ్యాధుల నుండి ఉపశమనం కలిగించేందుకు మంచి దివ్య ఔషధం యోగా. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పిల్లలు, పెద్దలు, అధికారులు, ఉద్యోగులు చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ యోగా ఆసనాలు వేశారు. ఉదయాన్నే ఏమి తినకుండా యోగా చేశారు. చిన్నారులు, మహిళలు, పురుషులు, వృద్ధులు పలు ఆసనాలు వేశారు.

2లో




2లో

## ముగ్గురి మరణం సహజం కాదు

# ఘోర హత్యలు

నిందితుడి నుంచి స్కూటీ, పెట్రోల్ క్యాను, సెల్ ఫోన్ స్వాదీనము

ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త జూన్21, నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కలాల్‌వాడలో ఈ నెల4వ తేదీ అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాద ఘటనలో ముగ్గురు సజీవదహనమై మృతి చెందిన ఘటనలో నిందితుడుని పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేసు వివరాలు వెల్లడించారు. పట్టణంలోని కలాల్‌వాడలో నివసించే ధనలక్ష్మి తన భర్తను కోల్పోయింది.



## రాజకీయాల్లో డబ్బు ప్రభావం

# పెరిగింది

అవినీతికి కఠిన శిక్షలు తప్పనిసరి

రిటైర్డ్ ఉద్యోగులకు పునర్నియామకాలు వద్దు

రైతు భరోసాపై పునరాలోచన అవసరం

మీడియా చిట్‌చాట్‌లో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

2లో

నల్గొండ టౌన్ జూన్ 21, ప్రభాత వార్త: రాజకీయ వ్యవస్థలో పెరుగుతున్న ధనబలం, అధికార యంత్రాంగంలో అవినీతి, ఎన్నికల ఖర్చులు, రిటైర్డ్ ఉద్యోగుల పునర్నియామకాలు, రైతు భరోసా అమలు విధానంపై తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నల్గొండ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్ కార్యక్రమంలో ఆయన సమకాలీన రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వెల్లడించారు.

# అంతటా ఆసనాలు

### ఆరోగ్యానికి చిరునామా యోగా

### వ్యాధుల నిర్మూలనకు దివ్య ఔషధం

### ఆసనాలతో ఎన్నో ఉపయోగాలు

### ఘనంగా యోగ డే నిర్వహణ

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)** వయస్సుతో నిమిత్తం లేదు. మంచి ఆరోగ్యాన్ని కలిగిస్తుంది. వివిధ రోగాలను దూరం చేస్తుంది. మానసిక, శారీరక ప్రశాంతతను కల్పిస్తుంది. ఊపిరికి బలం. మానవుల జీవితంలో ప్రతి దశలో ప్రభావాన్ని చూపుతుంది. ఆరోగ్య సమస్యలు అధిగమించేందుకు తోడ్పడుతుంది. మంచి ఆరోగ్యానికి చిరునామా. ఒత్తిడిని అధిగమించేందుకు వ్యాధుల నుండి ఉపశమనం కలిగించేందుకు మంచి దివ్య ఔషధం యోగా. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పిల్లలు, పెద్దలు, అధికారులు, ఉద్యోగులు చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ యోగా ఆసనాలు వేశారు. ఉదయాన్నే ఏమి తినకుండా యోగా చేశారు. చిన్నారులు, మహిళలు, పురుషులు, వృద్ధులు పలు ఆసనాలు వేశారు. వృక్షాసనం, తడాసనం, భుజంగాసనం, దను రాసనం, సూర్య నమస్కారాలు, సుఖాసనం తదితర ఆసనాలను వేసి యోగా ప్రాధాన్యతను తెలుసుకున్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో, నగరాల్లో అంతర్జాతీయ యోగా సంబరాలు అంబరాన్ని అంటాయి. మధుమేహము అదుపులో ఉండేందుకు, బరువు పెరగకుండా ఉండేందుకు యోగా ఉపయోగపడుతుంది. వెన్నుపామును దన్నుగా నిలిచే కండరాలను యోగా బలోపేతం చేస్తుంది. ఉద్యోగ, వ్యాపార, వృత్తిపరంగా ఒత్తిడికి గురయ్యే వారికి యోగాతో నియంత్రించవచ్చు. ప్రశాంతంగా నిద్రపోవటానికి ఉపయోగపడుతుంది. వివిధ ఆరోగ్య సమస్యలతో మృత్యువాత పడకుండా ఉండేందుకు యోగా చేయడం అలవాటు చేసుకున్నారు. ప్రాణాలను కాపాడుకుంటున్నారు. యోగ సాంప్రదాయంలో శివుడిని ఆది యోగిగా భావిస్తారు. బాబా రాందేవ్ పతంజలి యోగ పీఠం ద్వారా దేశంలో యోగాను ప్రతి ఇంటికి పరిచయం చేసిన ప్రముఖ యోగా గురువు. ప్రాణాయామం ఆసనాలలో ఆయనకు గుర్తింపు ఉంది. ప్రపంచవ్యాప్తంగా అయ్యగారు యోగా విధానాన్ని స్థాపించారు. ఆధునిక జీవితంలో మానవులను శారీరకంగా, మానసికంగా సమతుల్యంలో ఉంచే శాశ్వత మార్గం యోగా. యోగా అంటే కలయిక. శరీరం, మనస్సు, ఆత్మ ఈ మూడింటి సమన్వయం. మానవుల అంతరంగాన్ని ప్రశాంతంగా మారుస్తుంది. యోగాలో 84 లక్షల ఆసనాలు ఉన్నాయని పౌరాణిక విశ్వాసం. అందులో 84 ఆసనాలు ముఖ్యమైనవిగా గుర్తించారు. ఇందులో 12 ప్రధాన ఆసనాలుగా పరిగణించారు. వివిధ రకాల ఆసనాలను వేసి ఆరోగ్యాలను కాపాడుకుంటున్నారు. శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటున్నారు. ప్రపంచ యోగా దినోత్సవం



మొట్టమొదటిసారిగా 2015 జూన్ 21న జరుపుకున్నారు. ఉత్తరార్థ గోళంలో జూన్ 21 పగటి సమయము ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ పగటి సమయము ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని నరేంద్ర మోడీ సూచించారు. 2014 సెప్టెంబర్ 27న నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితిలో యోగా దినోత్సవం గురించి ప్రతిపాదన చేశారు. 193 దేశాలలో 175 దేశాల ప్రతినిధులు ప్రధాని మోడీ ప్రతిపాదనకు మద్దతు తెలిపారు. ఐక్యరాజ్యసమితిలో శాశ్వత సభ్యత్వం ఉన్న ఐదు దేశాలు కూడా మద్దతు ప్రకటించాయి. 2014 సంవత్సరంలో తీర్మానాన్ని ఆమోదించి 2015 జూన్ 21న మొదటిసారిగా అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోవడం ప్రారంభించారు. ఆయా జిల్లాల్లోని ఎస్పీ కార్యాలయాల్లో, పోలీస్ స్టేషన్లో, విద్యాసంస్థల్లో, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో యోగా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కోసం ప్రతి ఒక్కరూ యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని పలువురు ఈ సందర్భంగా సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరము ఒత్తిడితో కూడిన విధులు నిర్వహించే పోలీసు సిబ్బందికి యోగా ఎంతో మేలు చేస్తుంది. దీని ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా వృత్తిపరమైన బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన శక్తి పెంపొందిస్తుంది. పలుచోట్ల యోగ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయగా సదర శిబిరాల్లో కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవం చేపట్టారు. యోగా గురువులు ఈ సందర్భంగా ఆసనాలను వేయించి యోగా ప్రాధాన్యత తెలియజేశారు. వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు కూడా యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నేటి సమాజంలో మనుషులు కూడా యంత్రాల మాదిరిగా పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండాలంటే యోగా జీవితంలో ఒక భాగంగా ఏర్పరచుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంది. ఒత్తిడికి గురైనప్పుడు పలు రకాల జబ్బులు వచ్చే అవకాశం ఉంటుంది. వాటిని అధిగమించేందుకు యోగా ప్రాధాన్యతను గుర్తు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రాధాన్య పెరుగుతుంది. ప్రతి ఒక్కరూ యోగా చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలోనే ఆదివారం అంతర్జాతీయ యోగా సంబరాలు అంబరాన్ని అంటాయి.

### ముగ్గురి మరణం సహజం కాదు

# ఘోర హత్యలు

### నిందితుడి నుంచి స్కూటీ, పెట్రోల్ క్యాను, సెల్ ఫోన్ స్వాదీనము

### ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ ప్రతినిధి, ప్రభాతవార్త జూన్21,** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని కలాల్‌వాడలో ఈ నెల4వ తేదీ అర్ధరాత్రి జరిగిన అగ్నిప్రమాద ఘటనలో ముగ్గురు సజీవదహనమై మృతి చెందిన ఘటనలో నిందితుడుని పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో ఎస్పీ కేసు వివరాలు వెల్లడించారు. పట్టణంలోని కలాల్‌వాడలో నివసించే ధనలక్ష్మి తన భర్తను కోల్పోయింది. అయితే ఒంటరిగా ఉండే మహిళలను ట్రాప్ చేసి వారి వద్ద ఆర్థికంగా లాభంపొందే ఏ.పి స్టేట్ ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం, ఊళ్ళపాలెం గ్రామానికి చెందిన కాళహస్తి శిరీష్ కుమార్ కారు డ్రైవర్ గా పనిచేస్తూ ఉన్నాడు. ధనలక్ష్మికి తెలుగు మ్యాట్రిమోనీ ద్వారా పరిచయమయ్యాడు. ఇద్దరు పిల్లల తో ఒంటరిగా ఉండే ధనలక్ష్మి నరసరావుపేట లో అతనితో రహస్యంగా రెండవ పెళ్లి చేసుకుంది. ఈ క్రమములో ధనలక్ష్మి ఒక కొత్త ఇల్లు కట్టుకుంది. ఇంటి నిర్మాణం జరిగేటప్పుడు ఆర్థిక లావాదేవీల విషయంలో ఇద్దరిమధ్య వివాదంతలెత్తింది. ఇదిలా ఉండగా శిరీష్ కుమార్ తెలుగు మ్యాట్రిమోనీ యాప్ ద్వారా మంచిర్యాల పోలీసు స్టేషన్ పరిధిలో ని హాజీపూర్‌లో ఒక మహిళను మోసం చేసి బంగారం కొట్టేసి మోసం చేసిన కేసులో జైలు కు వెళ్ళాడు. ఈ విషయం ధనలక్ష్మి కి తెలియపరిచినా తనకు ఎలాంటి సహాయం చేయకపోవడం, బెయిల్ కోసం ప్రయత్నించకపోవడం తో నిందితుడు తీవ్రఆగ్రహం పెంచుకున్నాడు. ఈ క్రమంలో మే నెలలో బెయిల్ పై బయటకు వచ్చి ధనలక్ష్మి మరియు ఆమె పిల్లలను హత్య చేయాలని ముందుగానే నిర్ణయించుకున్నాడని ఎస్పీ వివరించారు. మిరియాలగూడ లో ఉంటే గొడవలు పెరుగుతాయని బావించిన ధనలక్ష్మి పిల్లలను అమ్మమ్మ వనం చంద్రమ్మ (48 ) ఇంటి దగ్గర వదిలి బ్రతుకు దెరువు కోసం పుణె లో కేర్ టేకర్ గా చేరింది. ఈ క్రమంలో శిరీష్ కుమార్ తన ప్రణాళికలో భాగంగా మిరియాలగూడకు చేరుకుని పరిస్థితులను పరిశీలించాడు. ఈ నెల4వ తేదీ సంఘటన జరిగిన రోజు ఉదయం తన ఇంటి సమీపంలో ఉన్న యాక్టివా స్కూటీని దొంగిలించి మిర్యాలగూడ కు చేరుకున్నాడు. మార్గమధ్యలో ఒక పెట్రోల్ బంకులో పెట్రోల్ నింపించాడు. అనంతరం పలు ప్రాంతాల్లో తిరుగుతూ రాత్రి వరకు అక్కడే గడిపాడు. రాత్రి సమయంలో బాధితుల ఇంటి పరిసరాలను గమనించి అందరూ నిద్రలో ఉన్నారని నిర్ధారించుకున్న తర్వాత ఇంట్లోకి ప్రవేశించాడు. అక్కడ ఉన్న ప్లాస్టిక్ బకెట్‌లో పెట్రోల్ పోసి నిద్రిస్తున్న వారిపై చల్లాడు. అనంతరం అగ్గిపుల్లతో మంట అంటించి సంఘటనను ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలా కనిపించేలా ప్రయత్నించాడు. ఈ క్రమంలో మంటలు నిందితుడికి కూడా అంటుకున్నప్పటికీ అక్కడి నుంచి తప్పించుకుని పరారయ్యాడు. ఈ ఘటనలో ఇంట్లో నిద్రిస్తున్న వనం చంద్రమ్మ (48), కుమారుడు లక్ష్మణ్ (17), కుమార్తె ప్రణతి (15) మంటల్లో చిక్కుకుని సజీవదహనమైయ్యారు .స్థానికుల సమాచారం తో అక్కడ కు చేరుకున్న పోలీసులు ధనలక్ష్మి కి సమాచారం ఇచ్చి పూణే నుంచి రప్పించి కేసు నమోదు చేసి ధనలక్ష్మి కాళహస్తి శిరీష్ కుమార్ గురించి ఆమె ఇచ్చిన సమాచారంతో డీసీఆర్‌బీ డీఎస్పీ జి. రవి రహస్యంగా విచారణ మొదలు పెట్టారు. ఈ విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగు లోకి వచ్చాయి . సాంకేతిక ఆదారాలతో దర్యాప్తు ఆరంబించిన డీఎస్పీ జి. రవి పెట్రోల్ వాసన ఉన్న బకెట్, వివిధ ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలు, ప్రయాణ మార్గంలోని సి సి పుటేజీ విశ్లేషించిన పోలీసులు నిందితుడి కదలికలను గుర్తించి అరెస్టు చేశారు. నిందితుడి నుంచి స్కూటీ, పెట్రోల్ క్యాన్, బకెట్, పాక్షికంగా కాలిపోయిన షర్ట్, హెల్మెట్, సెల్‌ఫోన్, ఘటనాస్థలంలో వదిలివెళ్లిన చెప్పులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంధర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, వివాహ సంబంధాల కోసం ఉపయోగించే ఆన్‌లైన్ వేదికల ద్వారా పరిచయమయ్యే వ్యక్తుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పూర్తిస్థాయి వివరాలు, నేపథ్యాన్ని నిర్ధారించుకున్న తర్వాతే సంబంధాలు ఏర్పరచుకోవాలని ఆయన పేర్కొన్నారు. క్లిష్టమైన కేసును అత్యంత వేగంగా ఛేదించిన డీసీఆర్‌బీ డీఎస్పీ జి. రవి, మిర్యాలగూడ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం. నాగభూషణరావు, ప్రొబేషనరీ ఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్‌లు జి. రాజారాం, నల్లగంతుల శ్రీను, ఎస్. వెంకటేశ్వర్లు, హుస్సేన్, బి. వీరబాబు, జి. నర్సింహా, బి. ప్రసాద్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందిస్తూ ప్రశంసాపత్రాలు , నగదు రివార్డులను ప్రకటించారు.

# నేడు భువనగిరి, సూర్యాపేట జిల్లాలో మంత్రి జూపల్లి పర్యటన

### బౌద్ధ క్షేత్రాల సంరక్షణ, పునరుద్ధరణ పనులు ప్రారంభించనున్న మంత్రి .. భువనగిరి పర్యాటక అభివృద్ధి పనుల పర్యవేక్షణ

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)** పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జూన్ 22న యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా బౌద్ధ క్షేత్రాలైన ఫణిగిరి, గాజులబండలో సంరక్షణ, పునరు ద్ధరణ పనులను మంత్రి ప్రారంభించనున్నారు. పర్యాటక అభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో చేపట్టిన భువనగిరి కోట అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తారు. ఉదయం 7:30 నుండి 8:00 గంటల వరకు భువనగిరి కోట అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిం చనున్నారు. అనం తరం పనుల పురోగతిపై సమీక్షించనున్నారు. ఉదయం 10:30 గంటలకు సూర్యాపేట జిల్లాలోని ప్రసిద్ధ ఫణిగిరి బౌద్ధ క్షేత్రంలో సంరక్షణ, పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 12:45 గంటల నుండి 1:15 గంటల వరకు గాజులబండ బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించి, సంరక్షణ, పునరుద్ధరణ పనులను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 3:45 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు కొలనుపాకలోని సోమేశ్వరా లయాన్ని సందర్శించి, పర్యాటక, వారసత్వ అభివృద్ధి, మౌలిక సదుపా యాల కల్పనపై సమీక్ష నిర్వహిస్తారు. ఈ మేరకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు.

# రాజకీయాల్లో డబ్బు ప్రభావం పెరిగింది

### అవినీతికి కఠిన శిక్షలు తప్పనిసరి

### రిటైర్డ్ ఉద్యోగులకు పునర్నియామకాలు వద్దు

### రైతు భరోసాపై పునరాలోచన అవసరం

### మీడియా చిట్‌చాట్‌లో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**నల్గొండ టౌన్ జూన్ 21, ప్రభాత వార్త:** రాజకీయ వ్యవస్థలో పెరుగుతున్న ధనబలం, అధికార యంత్రాంగంలో అవినీతి, ఎన్నికల ఖర్చులు, రిటైర్డ్ ఉద్యోగుల పునర్నియామకాలు, రైతు భరోసా అమలు విధానంపై తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నల్గొండ పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్ కార్యక్రమంలో ఆయన సమకాలీన రాజకీయ, పరిపాలనా అంశాలపై తన అభిప్రాయాలను నిర్మొహమాటంగా వెల్లడించారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లలో రాజకీయాల్లో పెరుగుతున్న డబ్బు ప్రభావం ఒకటని పేర్కొన్న ఆయన, గతంలో రాజకీయాల్లో సేవాభావం, సిద్ధాంతాలు, ప్రజల కోసం పనిచేసే తపన ప్రధానంగా ఉండేదని అన్నారు. గ్రామాల్లో పార్టీ జెండా మోసిన కార్యకర్తలు, ప్రజా సమస్యలపై పోరాడిన నాయకులే క్రమంగా ప్రజాప్రతినిధులుగా ఎదిగేవారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం రాజకీయాల స్వరూపం మారిపోయిందని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కాంట్రాక్టర్లు, భారీ ఆర్థిక వనరులు కలిగిన వ్యక్తులు రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేగా ఎన్నికల్లో పోటీ చేయాలంటే రూ.50 కోట్ల నుంచి రూ.100 కోట్ల వరకు ఖర్చు చేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొంటూ, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆరోగ్యకరమైన పరిణామం కాదన్నారు. అవినీతి వ్యవస్థను లోపల నుంచి బలహీనపరుస్తోంది ఇటీవలి కాలంలో అవినీతి నిరోధక శాఖ, ఇతర దర్యాప్తు సంస్థలు నిర్వహిస్తున్న దాడుల్లో భారీ మొత్తంలో నగదు, బంగారం, అక్రమ ఆస్తులు వెలుగులోకి వస్తున్న ఘటనలను ప్రస్తావించిన గుత్తా సుఖేందర్ రెడ్డి, అధికార వ్యవస్థలో అవినీతి తీవ్ర స్థాయికి చేరుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. "చిన్న స్థాయి ఉద్యోగుల వద్ద కూడా కోట్ల రూపాయల ఆస్తులు బయట పడుతున్నాయని. ప్రభుత్వానికి అధికారులపై పూర్తి స్థాయి అజమాయిషీ ఉందా లేదా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి" అని అన్నారు. అవినీతి కేసుల్లో పట్టుబడిన వారికి కేవలం కేసులు నమోదు చేయడం సరిపోదని, వేగవంతమైన విచారణతో పాటు కఠిన శిక్షలు అమలు చేయాలని ఆయన సూచించారు. అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నప్పుడే వ్యవస్థలో మార్పు వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి సిద్ధమవుతున్న యువత ఆశలను దృష్టిలో ఉంచుకొని నియామక విధానాలు ఉండాలని ఆయన సూచించారు. రైతు భరోసా నిజమైన రైతుకే అందాలి రైతు భరోసా పథకం అమలుపై కూడా గుత్తా సుఖేందర్ రెడ్డి స్పందించారు. సాగు చేయని భూములకు కాకుండా సేద్యయోగ్యమైన భూములకు, నిజంగా వ్యవసాయం చేస్తున్న రైతులకు మాత్రమే రైతు భరోసా అందేలా ప్రభుత్వం పునరాలోచన చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లక్ష్యం అర్హులైన లబ్ధిదారులకు సహాయం అందించడమేనని, అందుకోసం అర్హతల పరిశీలన మరింత పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాల్లో సేవాభావం తిరిగి రావాలి రాజకీయాలు సంపాదనకు మార్గంగా కాకుండా ప్రజాసేవకు వేదికగా ఉండాలని గుత్తా సుఖేందర్ రెడ్డి స్పష్టం చేశారు. డబ్బు, అధికారం, వ్యాపార ప్రయోజనాల కంటే ప్రజల సంక్షేమం, అభివృద్ధి, విలువల రాజకీయాలకు ప్రాధాన్యం పెరిగినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశంగా మారగా, రాజకీయాల్లో పెరుగుతున్న ధనబలం, అధికార వ్యవస్థలో అవినీతి, యువత ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమ పథకాల అమలుపై మరోసారి విస్తృత చర్చకు దారితీశాయి.

# శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఉపయోగకరం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్, ప్రభాతవార్త ,జూన్ 21,** యోగా మన శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం యోగా సాధనకు కేటాయించాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని వీవీఎం స్కూల్లో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులు, యువతతో కలిసి యోగా సనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని పేర్కొన్నారు. యోగా సాధన వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. ప్రస్తుత కాలంలో ఒత్తిడితో కూడిన జీవన విధానంలో యోగా ప్రతి ఒక్కరికీ ఎంతో అవసరమని చెప్పారు. విద్యార్థులు,



యువత ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరుచుకోవాలని, ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. యోగా ద్వారా శరీరం, మనస్సు సమతుల్యంగా ఉండి జీవితంలో విజయాలను సాధించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. యోగా సాధనను ప్రతి ఇంటికి చేర్చి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# అయిటిపాముల లిఫ్ట్ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి

### ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్, ప్రభాతవార్త ,జూన్ 21,** అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి రైతులకు త్వరితగతిన సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులను ఆదేశించారు. నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో ఆదివారం అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు పనుల పురోగతి, సాగునీటి అందుబాటు, రైతులకు కలిగే ప్రయోజనాలు, పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తయితే కట్టంగూర్ మండలంలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని, దీంతో రైతుల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటంతో పాటు వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతులకు అవసరమైన సాగునీటిని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఆయన, పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రాజెక్టు పనుల పూర్తి కోసం ఎలాంటి నిధుల కొరత ఉండదని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు. రైతులకు మేలు చేసే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుంటోందని, అయిటిపాముల లిఫ్ట్ ప్రాజెక్టు కూడా ఆ దిశగా కీలకమైనదని పేర్కొన్నారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని ప్రాజెక్టు పురోగతిపై వివరాలను వెల్లడించారు.

# సుదర్శన క్రియతో ఆనందమయ జీవనం

### ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్

**చిట్యాల రూరల్, జూన్ 21, ప్రభాతవార్త :** సుదర్శన క్రియ ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడి, ఒత్తిడి నుంచి విముక్తి లభించి జీవితం ఆనంద మయంగా మారుతుందని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదికలో ఆయన యోగా, ధ్యాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఇంటికి యోగ చేరాలి.. ప్రతి ఒక్కరూ యోగ చేయాలి – హర్ ఘర్ ధ్యాన్ అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగా ఆసనాలు, ధ్యాన సాధనలను నిర్వహిస్తూ వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోర్సు ద్వారా యోగా, ధ్యానం, ఉచ్ఛ్వాస–నిశ్వాస సాధనలను నేర్చుకోవడంతో పాటు జీవనశైలిలో సానుకూల మార్పులు వస్తాయని తెలిపారు. సుదర్శన క్రియ వల్ల వ్యక్తిగత సంబంధాలు మెరుగుపడటంతో పాటు రక్తపోటు, మధుమేహం, ఉబ్బసం వంటి



సమస్యలను నియంత్రించడంలో సహాయపడుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, వార్డు సభ్యులు పాకాల దినేష్, మేడబోయిన స్వాతి శ్రీనివాస్ యాదవ్, గంగాపురం రాము, మర్రి రమేష్, పాకాల సత్యనారాయణ, గంగాపురం వెంకన్న, వస్కుల శంకర్, ఉయ్యాల మల్లేష్, వావిళ్ల మహేష్, మాధగోని నరేష్ గౌడ్, యువజన నాయకులు జన్నపాల రాము, రూపని రవి, పల్లపు శివ, పల్లపు సాయి, స్వామి, నరేష్, శ్రీను, లింగస్వామి, వెంకటేష్, సైదులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యం

### మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్

**చిట్యాల రూరల్, జూన్ 21, ప్రభాతవార్త :** యోగా సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకొని ఆరోగ్యవంతమైన జీవన శైలిని అలవర్చుకోవచ్చని చిట్యాల మండల విద్యాధికారి, చిన్నకాపర్తి



జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు పానుగోత్ సైదానాయక్ పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన కార్యక్రమానికి సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి యోగా, ధ్యాన సాధనలో పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. యోగా సాధన వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను పొందగలరని అన్నారు. యోగా వల్ల శరీరం ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మనస్సు ప్రశాంతంగా ఉండి విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. మండల విద్యాధికారి మాట్లాడుతూ యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, సంపూర్ణ ఆరోగ్యానికి మార్గదర్శకమని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయం యోగా, ప్రాణాయామాలకు కేటాయించడం ద్వారా శారీరక, మానసిక ఒత్తిడిని అధిగమించవచ్చని చెప్పారు. యోగా సాధనతో క్రమశిక్షణ, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరిగి విద్యార్థులు విద్యా రంగంలో మెరుగైన ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లు, టెలివిజన్ వంటి వాటికి ఎక్కువ సమయం కేటాయించకుండా క్రీడలు, యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేష్, పొలిమేర దశరథ, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మాడుగులపల్లి, జూన్ 21 ప్రభాత వార్త**



మండలం లోని, కుక్కడం గ్రామ సమీపంలో అద్దంకి, నార్కట్ పల్లి, రహదారి పై రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందారు. స్థానికులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం, మిర్యాల గూడలోని ముత్తి రెడ్డి కుంటకు చెందిన, ప్రజ్ఞా పురం బిక్షపతి ( 50) మిర్యాలగూడ నుంచి నల్గొండ వైపు స్కూటీ పై వెళుతున్న వాహనాన్ని, డిసీఎం అతి బలంగా డికోట్టడం వలన అక్కడికక్కడే మరణించి నట్లు, స్థానికులు తెలిపారు. ప్రమాదం పై కేసు నమోదు చేసి విచారణ జరుపుతు న్నట్లు తెలిపారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘన నివాళులు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త జూన్ 21**



తెలంగాణ జాతిపిత, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నార్కట్‌పల్లి మండల అధ్యక్షులు కత్తుల దాస్ మహాజన్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ చేసిన సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావానికి ఆయన సిద్ధాంతాలు, మార్గదర్శకత్వం ఎంతో కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగి దిలీప్, చెరుగట్టు దేవస్థానం డైరెక్టర్ పాలెం మహేష్, వీఆర్వో శ్రీనివాస్, మేడి అశోక్, మేడి ఆనంద్, వరికుప్పల వంశీ, నాగరాజు, ఓర్సు లింగయ్య, రాజు తదితరులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు నివాళులర్పించారు.

# ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**చిట్యాల రూరల్, జూన్ 21, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని నేరడ, వట్టిమర్తి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాల, శివనేనిగూడెం, పేరేపల్లి గ్రామాల్లోని ప్రాథమికోన్నత పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి ప్రీప్రైమరీ తరగతులు ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిన నేపథ్యంలో, ఆయా పాఠశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన ఒక ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్, ఒక ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్ తెలిపారు. ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుకు ఇంటర్మీడియట్ (10+2) లేదా తత్సమాన అర్హత కలిగి ఉండాలని, బాల్య విద్య లేదా ప్రాథమిక బోధనలో అర్హత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ఆయా పోస్టుకు 7వ తరగతి ఉత్తీర్ణత తప్పనిసరి అని పేర్కొన్నారు. అర్హతలకు సంబంధించిన ధ్రువపత్రాలను దరఖాస్తుకు జతచేయాలని సూచించారు. అభ్యర్థుల వయస్సు నోటిఫికేషన్ తేదీ నాటికి 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, మాజీ సైనికులకు 3 సంవత్సరాలు, దివ్యాంగులకు 10 సంవత్సరాల వయోపరిమితి సడలింపు వర్తిస్తుందని వివరించారు. ప్రీప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్‌కు నెలకు రూ.8 వేల చొప్పున, ఆయా పోస్టుకు నెలకు రూ.6వేల చొప్పున 10 నెలలపాటు వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులను చిట్యాల మండల విద్యాధికారి కార్యాలయంలో ఈ నెల 22 నుంచి 26వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు స్వీకరిస్తారని చెప్పారు. ఎంపికలో స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, నియామకాలు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన నిర్వహించబడతాయని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై ఇంటింటి ప్రచారం



**నడిగూడెం, జూన్ 21, ప్రభాతవార్త:** వానాకాలం సీజన్ లో భాగంగా సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నడిగూడెం మండలం వల్లపురం గ్రామంలో గుడ్ మార్నింగ్ ఫార్మర్స్ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపకులు కిసాన్ సేవా రత్న డాక్టర్ మెలుగూరి గోపయ్య ( గోపి) గ్రామంలో ప్రతి రైతు ఇంటికి వెళ్లి మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి రైతు కూడా తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం తప్పనిసరిగా ప్రకృతి వ్యవసాయం చేయాలని కోరారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయనక వ్యవసాయంతో భూసారం బాగా దెబ్బతిన్నదన్నారు. అలాగే పురుగు మందుల వాడకంతో కలుపు మందులు వాడకంతో మనుషులకి రోజురోజుకీ జబ్బులు వ్యాపిస్తున్నాయన్నారు. ప్రస్తుత రోజుల్లో షుగర్ బీపీ కామన్ అయిందని తర్వాత క్యాన్సర్ అనే ప్రాణాంతక వ్యాధి కూడా కామన్ కాబోతుందని రైతులకు వివరించారు. కాబట్టి ప్రతిరోజు ప్రతి రైతు కూడా సహజ సిద్ధ పద్ధతులైన నెలసారం పెరిగేందుకు జీలుగ, పిల్లి పెసర జనుము లాంటి పచ్చిరొట్ట పంటలను సాగు చేసుకోవాలన్నారు. అలాగే పశువులపెంట చెరువు మట్టి తోలుకోవడం వలన భూసారం పెరుగుతుందన్నారు. పంట దశలో ఘనజీవామృతం జీవామృతం లాంటి సహజసిద్ధ ద్రావణాలు పదార్థాలు వాడాలన్నారు. దీంతో నేలలో ఉన్న సూస్మైడ్ వీళ్ళకు పోషకాలు అంది భూసారం పెరిగేందుకు సూక్ష్మజీవులు కృషి చేస్తాన్నారు. అలాగే పంట దశలో పంటపై ఆశించే చీడ,పీడల నివారణ కోసం జీవామృతం, నీమాస్త్రం,తూటి కాడ కషాయం, దశ పత్రిక కషాయం, ఆవు మూత్రం పేడ ద్రావణం, పుల్లటి మజ్జిగ తదితర ద్రావణాలను పిచికారి చేస్తే సమర్థవంతంగా నివారించవచ్చు అన్నారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రైతు అర ఎకరంలో లేదా ఒక పెద్ద మడిలో ప్రకృతి వ్యవసాయం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో పలువురు రైతులు పాల్గొన్నారు.

# కత్రం ఫౌండేషన్ సేవలు అభినందనీయం...




**కోదాడ, జూన్ 21, ప్రభాతవార్త :** విద్యార్థులు జీవితంలో గొప్ప విజయాలు సాధించాలంటే నిర్దిష్టమైన సూత్రాలు పాటించాలని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కత్రం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2026 పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కత్రం యంగ్ ఇండియా మెరిట్ స్కాలర్‌షిప్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, 39 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు రూ.4,20,000 నగదు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదవడమే కాకుండా పాఠ్యాంశాల సారాంశాన్ని గ్రహించాలన్నారు. మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం చెప్పినట్లు లక్ష్య సాధన కోసం నిద్రపట్టకుండా చేసే కలలను కని సాకారం చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులు గర్వపడేలా, చదివిన పాఠశాలకే ముఖ్యఅతిథిగా వెళ్లేలా, మీ సంతకాన్ని ఒక ఆటోగ్రాఫ్‌గా మార్చుకునేలా ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. శ్రీకాంత్ రెడ్డి గ్రామీణ విద్యార్థుల పాలిట ఆణిముత్యాలను వెలికితీస్తూ ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. పదో తరగతి వరకు మార్కులు కేవలం పునాది మాత్రమేనని, ఇంటర్ తర్వాత వచ్చే ఐఐటీ, నిట్, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ఈ సూపర్ 39 విద్యార్థులు సీట్లు సాధించి దేశానికి వన్నె తేవాలని ఆకాంక్షించారు. కత్రం ఫౌండేషన్ సభ్యులు మాజీ ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ సలీం షరీఫ్, శ్రీనివాసరావు, క్లబ్ అధ్యక్షులు కత్రం సీతారాం రెడ్డి, కార్యదర్శి పోటు రంగారావు, నాని, సీనియర్ న్యాయవాది నాగార్జున, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు జితేందర్ రెడ్డి, బడుగుల సైదులు, బంధం వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, తీగల నరేష్, కత్రం కిరణ్, ముడియాల సత్యనారాయణ, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టులో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం.

**కోదాడ, జూన్ 21,ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కోర్టు ప్రాంగణంలో ఆదివారం యోగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి సురేష్, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ ఉమార్ తో కలిసి పాల్గొని న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో కలిసి వివిధ రకాల యోగాసనాలు, ప్రాణాయామం చేశారు. ఈ సందర్భంగా జడ్జి సురేష్ మాట్లాడుతూ నిత్య జీవితంలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని అధిగమించడానికి, శరీరక దృఢత్వానికి యోగా ఎంతో దోహదపడుతుందని



పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ ఉదయం యోగాను తమ జీవితంలో భాగంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, కార్యదర్శి రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ జానీ పాషా, ట్రెజరర్ వెంకటేశ్వర్లు సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



**నడిగూడెం,లో ..** .మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా యోగాసనాలు వేశారు. పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాల్లో విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. నడిగూడెం, సిరిపురం, చెన్నకేశవపురం తదితర గ్రామాల్లో యోగా డే చేపట్టారు. ఆరోగ్య సమస్యలను అధిగమించేందుకు ఆసనాలు ఎంతగానో తోడ్పడతాయన్నారు. వైద్య సిబ్బంది యోగా డే ప్రాధాన్యతను వివరించారు. సంపూర్ణ ఆరోగ్యానికి, శారీరక, మానసిక ప్రశాంతతకు యోగా అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిపురం ఉపసర్పంచ్ రమేష్, మేకల నాగరాజు,ఆశా వర్కర్లు ధనలక్ష్మి, అరుణ, ఉమా పాల్గొన్నారు.

**కోదాడ, కిట్స్ కళాశాల లో** ... స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన ప్రముఖ హార్ట్ ఫుల్నెస్ నిపుణులు కనకదుర్గ పాల్గొని యోగ ఆవశ్యకతను విద్యార్థి నులకు వివరంగా వివరించారు. యోగ అంటే జీవితాన్ని మన ఆధీనంలోకి తెచ్చుకోవడం అని, ప్రాచీన భారతీయ విజ్ఞానం మానవాళికి అందించిన అపురూప నగ యోగ అని, దేహాన్ని దేవాలయంగా, జీవుణ్ణి దేవుడిగా, జీవనాన్ని ఆనందంగా, ఆరోగ్యంగా, ఆహ్లాదంగా



మలచుకోవడానికి మార్గాన్ని చూపించేది యోగ అని, మానవాళికి అందుబాటులో ఉన్న అతి పెద్ద భాగ్యం యోగ అని, యోగ సంతోషాన్ని, సౌఖ్యాన్ని కూడా ఏక కాలం లో అందిస్తుందని, యోగ ఆసనాలు ఒత్తిడిని దూరం చేస్తాయని వివరించారు. కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యార్థినులు యోగ ను దిన చర్య గా పాటించాలని, యోగ తోనే సంపూర్ణ ఆరోగ్య వంతులు గా ఉంటారన్నారు. యోగ కార్యక్రమం లో ప్రముఖ బ్రీతింగ్ కోచ్ నిపుణులు గెల్లా బద్రీనాథ్ పాల్గొని విద్యార్థినులకు బ్రీతింగ్ మెలుకువ లు నేర్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి ట్రస్ట్ నిర్వాహకులు రాజశేఖర్, హార్ట్ ఫుల్ నెస్ శిక్షకులు నారాయణ రెడ్డి, కళాశాల అధ్యాపకులు రమేష్, తమేష్, విద్యార్థి నులు పాల్గొన్నారు.




## గంగమ్మ తల్లి జాతర



**నడిగూడెం, జూన్ 21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నడిగూడెంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గంగమ్మ తల్లి జాతర ను ఘనంగా నిర్వహించారు. యాదవులు గ్రామ వీధుల గుండా ఊరేగింపు నిర్వహిస్తూ గంగమ్మ తల్లి గుడి వద్దకు చేరుకున్నారు. బోనాలను సమర్పించారు. మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు బాగా కురవాలని పంటలు మంచిగా పండాలని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సంవత్సరం కూడా రైతులు రెండు పంటలు మంచిగా పండించేలా వర్షాలు కురవాలని గంగమ్మ తల్లిని వేడుకున్నారు. పెద్ద ఎత్తున యాదవులు ఈ జాతరకు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, గుసుగుంట్ల వెంకటేశ్వర్లు, మేకల గంగరాజు, కన్నెబోయిన కృష్ణమూర్తి, సైదులు, మహేష్, సైదారావు, ఆంజనేయులు, శ్రీనివాస్, పోతురాజు, భిక్షం, మల్లయ్య, నరేష్, రమేష్, సందీప్, గోపాలకృష్ణ, వెంకట్, నవీన్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**నడిగూడెం, జూన్ 21, ప్రభాతవార్త:**



మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ షిరిడి సాయిబాబా మందిరాలలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు గోత్రనామాలతో పూజలు చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను కలిగి ఉండాలన్నారు. మానవుల జీవితంలో ఆధ్యాత్మికత ఒక భాగం అన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలి



**నడిగూడెం, జూన్ 21, ప్రభాతవార్త:** మండలం లోని చెన్నకేశవపురం గ్రామం లో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టీచర్ విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించిన తర్వాత ప్రపంచ యోగాడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఓబిసి బిజెపి కన్వీనర్ మేకల నాగరాజు పాల్గొని మాట్లాడుతూ యువత భవిష్యత్తు కు ఆటంకంగా ఉన్న ఈ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా గ్రామంలో ప్రజల ఆరోగ్యాలను ,కుటుంబాలను విచ్ఛిన్నం చేసే సిగరెట్టు , గుట్కా, మద్యపానం నిర్మూలన చేసే విధంగా భవిష్యత్తులో కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. అదేవిధంగా యోగా మనిషి ఆరోగ్యమునకు, పెరుగుదలకు ,జ్ఞానమునకు, తోడ్పడుతుందని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అందరూ ముందుకు తీసుకుపోవాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ స్కూల్ టీచర్ భాగ్యమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# బుద్ధవనంలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త జూన్, 21 :** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగార్జున సాగర్‌లోని ప్రముఖ బౌద్ధ క్షేత్రం బుద్ధవనంలో యోగా దినోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత ఉత్సాహభరితమైన, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా 31వ బెటాలియన్ సుబేదార్ మేజర్ మాధవరావు, ఎన్‌సీసీ క్యాడెట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీరితో పాటు వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు, చలకుర్తి నవోదయ బాలికల పాఠశాల విద్యార్థినులు ఈ వేడుకల్లో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో యోగా గురువులు విద్యార్థులకు, సిబ్బందికి పలు రకాల ఆసనాలు, ప్రాణాయామం వంటి ప్రక్రియలను వేయిస్తూ తెలియజేశారు. యోగా సాధన అనంతరం బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ ఆఫీసర్ రవి చంద్ర బుద్ధవనంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించడం పై హర్షం వ్యక్తం చేశారు.






# కార్మికులకు అండ ఏఐటీయూసీ జెండా

**గుర్రంపోడు, జూన్ 21, ప్రభాతవార్త:**




కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం అండ గా నిలిచి పోరాడుతుందని, కేంద్ర పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబించడం వల్ల మారిన కార్మిక చట్టాల నేపథ్యంలో శ్రమ దోపిడీ పెరుగుతుందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం గుర్రంపోడు లో జరిగిన ఏఐటియుసి మండల 5వ మహాసభ కు ముఖ్య అతిథిగా హాజరై దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలక వర్గాలు కార్పొరేట్ శక్తులకు తొత్తుగా మారాయని అనేక దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న హక్కులు ఇప్పుడు కనుమరుగైకేంద్ర ప్రభుత్వ కబంధ హస్తాల్లో చిక్కుకున్నాయని ఆయన ఆరోపించారు. ఎన్డీఏ పాలనలో కార్మిక హక్కులు హరించబడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల సవరణ పేరుతో యాజమాన్యాల క్రింద కార్మికులు బానిసలుగా పనిచేయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మోడీకి కార్పొరేట్ల రక్షణ తప్ప కార్మిక సంక్షేమం తెలియదని ఆయన తెలిపారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు తమ హక్కుల కోసం పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రపంచీకరణ, మతోన్మాదం, కార్మిక చట్టాల సవరణ ఇప్పుడు అత్యంత వేగంగా ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని దీనిని ప్రతిఘటించేందుకు సమరశీల పోరాటాలు చేయాలని అన్నారు. 44 కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకు రావడం కార్మికులకు శాపంగా మారాయని అన్నారు. పాలకులు కార్మికులను కాదని యాజమాన్యాలకు వత్తాసు పలుకుతున్నాయని శ్రమకు తగిన వేతనం ఇప్పించడంలో విఫలమవుతున్నాయన్నారు. హమాలీ కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల కు పెండింగ్ లో ఉన్న డబ్బులు వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్మికుల సంక్షేమాన్ని చూడాల్సిన పాలకులు యాజమాన్యాల సంక్షేమాన్ని చూస్తున్నారని యాజమాన్యాలకు వేల కోట్ల రాయితీలు ప్రకటిస్తు ప్రభుత్వాలు కార్మికుల గురించి ఆలోచించడం లేదన్నారు. పాలకులు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే అదుపు చేయడంలో పాలకులు విఫలమయ్యారని, ధరలు పెరగడం వల్ల కార్మికులు మధ్యతరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ఎన్నికల ముందు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. జులై 19వ తేదీన నల్లగొండ జిల్లా ఏఐటీయూసీ మహాసభ గుర్రంపోడ్ లో జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలో మండల అధ్యక్షులు ఎస్ కే అమీర్, ప్రధాన కార్యదర్శి జాల పెదనరసింహా టీ బిక్షం, వెంకన్న, జాల చిన్న నరసింహా, నారాయణ, పి సత్తయ్య కే మహేష్ బి శ్రీను, షఫీ, కోటేష్ జానీ, లింగయ్య, కలీల్ తదితరులు పాల్గొన్నారు అనంతరం మండల నూతన కమిటీ నీ ఎన్నుకోవటం జరిగింది. గౌరవ అధ్యక్షులు గా ఆర్ లక్ష్మీపతి అధ్యక్షులు ఎస్కే అమీర్ ఉపాధ్యక్షులు గా జాల నరసింహా, కుందనపల్లి నారాయణ కొండ మహేష్ ప్రధాన కార్యదర్శిగా జాల పి పెదనరసింహా సహాయ కార్యదర్శి గా డి శ్రీను, పోలేని సత్తయ్య కోశాధికారిగా తవిటి వెంకన్న కమిటీ సభ్యులుగా 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**బీబీనగర్, జూన్ 21 ప్రభాతవార్త** : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) బీబీనగర్ మండల నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం బీబీనగర్ పట్టణ కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు దుబ్బా రామకృష్ణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికల దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా పొట్ట వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా పేరుమండ్ల వంశీ, ప్రధాన కార్యదర్శిగా మంద మహేష్, సహాయ కార్యదర్శిగా పొట్ట విజయకుమార్, కోశాధికారిగా పొట్ట మహేష్, జాయింట్ సెక్రటరీగా బండారి మహేష్, వర్కింగ్ అధ్యక్షుడిగా చిన్నగల నరేందర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మూర్తిగల శివకృష్ణ, సాంస్కృతిక ప్రచార కార్యదర్శిగా ఒగ్గు నాగరాజు, లీగల్ అడ్వైజర్లుగా బొడ్డు కిషన్, రాంపల్లి నర్సింగరావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పొట్ట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగ జాతి హక్కుల సాధన కోసం కృషి చేస్తానని తెలిపారు. బాధ్యతలు అప్పగించిన నాయకత్వానికి, సహకరించిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దూరి నర్సింగరావు, నాయకులు గోస్కొండ సంజీవరావు, సోమవారం శంకర్, దేవరకొండ శ్రీను, పొట్ట నవీన్ కుమార్, మొగిలిపాక సత్తయ్య, మద్దూరి జంగయ్య, పేరుమండ్ల అమరేందర్, మునిగల కృష్ణ, దేవరకొండ రమేష్, గోస్కొండ మహేష్, మైలారం మహేష్, పొట్ట శ్రీనివాస్, చాట్ల శేఖర్, ఒగ్గు బాలయ్య, పొట్ట నరసింగు, పొట్ట నాని, పొట్ట భరత్, పొట్ట నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## యోగాతోనే మానసిక ప్రశాంతత

**త్రిపురారం, జూన్ 21. ప్రభాతవార్త:.**



యోగా సాధన తోనే మానసిక ప్రశాంతత, ఒత్తిడి, దీర్ఘకాలిక వ్యాధులు తగ్గడంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని యోగా సాధకులు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా సాధకులు పలు రకాల యోగాసనాలతో యోగ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. నిత్యజీవితంలో యోగ ఒక సాధనంగా దైనందిన కార్యక్రమాలలో భాగం కావాలన్నారు. విద్యార్థి దశలోనే యోగాసనాలపై ఆసక్తి పెంచుకోవాలని లింగ, వయో బేధం లేకుండా అందరూ యోగా సాధన చేయాలన్నారు. యోగా సంస్థ ప్రతినిధులు ధూళిపాల గోవర్ధన్, గుంటి మహేష్, నర్సిరెడ్డి, నగి రి వెంకన్న, సూరారెడ్డి, గోవిందు, రామలింగయ్య తదితరులున్నారు

## బాధితులకు ఆర్థిక సహాయం అందజేసిన పాశం గోపాల్ రెడ్డి

**గుర్రంపోడు, జూన్ 21, ప్రభాతవార్త:** గుర్రంపోడు మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందజేశారు. గుర్రంపోడు మండలం జూనూతల గ్రామానికి చెందిన వాకిటి చంద్రయ్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న గోపాల్ రెడ్డి.. ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం కొప్పల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోట్ల శ్రీనివాస్ గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతుండటంతో ఆయనను కలిసి ధైర్యం చెప్పారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా, ఇటీవల మరణించిన తరి నరసింహా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన భార్య వెంకటమ్మకు ఆర్థిక సహాయాన్ని అందజేసి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పోలే రామచంద్రం, అయితగోని కృష్ణ గౌడ్, వెల్దండ వెంకటరెడ్డి, వేముల యాదయ్య, ముదుసు పవన్, గంటె కుంపు వినయ్ తదితరులు పాల్గొన్నారు

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

**మోత్కూర్ జూన్ 21 ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం వర్షాకాలం రైతుబంధు అంటూ రైతులను మోసం చేయడానికి ప్రయత్నిస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొనతం యాకూబ్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆదివారం మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ రైతుబంధు పేరా కాంగ్రెస్ పార్టీ సమావేశాలు నిర్వహించి ఒక మారు ఒక ఎకరానికి మరోమారు మరో ఎకరానికి రైతుబంధును సరైన పద్ధతులు వేయకుండా మోసం చేస్తుందని అన్నారు. వర్షాకాలం యాసంగి పంటలకు పెట్టుబడిగా రైతుబంధును అందిస్తూ రైతులకు ఆసరాగా నిలబడిన రైతుబంధును కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, కనీసం సరి అయిన టైం కు యూరియాను కూడా రైతులకు అందించలేని ప్రభుత్వం ప్రజలకు ఏం సమాధానం చెప్పుంది అని అన్నారు. కేవలం నోటి మాటలతో పబ్బం గడుపుతూ విమర్శలతో మన్ననలు పొందాలని చూస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో చావు దెబ్బతింటుందని అన్నారు. పెన్షన్లు పెంచకుండా కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం ఇవ్వకుండా, మహిళలకు ఆసరాగా 2500 ఇస్తామన్న ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచిన సహాయం చేయకపోవడం కాక సమ భావన సంఘ బంధాలు ద్వారా తీసుకున్న రుణాలకు తూట్లు పొడిచి వడ్డీ వసూలు చేసిన ప్రభుత్వమని ఆయన అన్నారు. రైతును ఏడిపించిన ప్రభుత్వం మనుగడ సాగించిన చరిత్రలో లేదని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతుల చేతుల్లో చావు దెబ్బతింటుందని అన్నారు.

# పెద్ద చెరువుల శిఖములకు ఇరిగేషన్ అధికారుల గండం...

చెరువు శిఖం భూమిపై కబ్జాదారుల కన్ను- సర్కారు భూమికి అక్రమ కంచె

తేరట్పల్లిలో బహిరంగంగా భూదందా! - రెవెన్యూ,ఇరిగేషన్ శాఖల సంయుక్త సర్వే

డీమార్కేషన్ గుర్తులు ధ్వంసం! - ఫిర్యాదులు చేసినా కేసు నమోదు చేయని వైనం!

ఎస్ఐ నిర్లక్ష్యంతో రెచ్చిపోతున్న అక్రమార్కులు - కలెక్టర్,ఎస్పీ స్పందించాలని గ్రామస్తుల డిమాండ్

**మర్రిగూడ/గట్టుప్పల,జూన్21,ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన చట్టం..అక్రమార్కుల ముందు మోకాళ్ల వంచిందా? రెవెన్యూ,నీటిపారుదల శాఖల ఉన్నతాధికారులు స్వయంగా క్షేత్రస్థాయికి వచ్చి,రికార్డులు పరిశీలించి,ఇది సర్కారు భూమి అని తేల్చి హద్దులు పెట్టినా.. అక్రమార్కులు మాత్రం “మా ఇష్టం.. మేం ఖాళీ చేయం” అంటూ సవాల్ విసురుతున్నారు.వీరికి స్థానిక పోలీస్ అధికారి ఉదాసీనత కూడా తోడవడంతో అక్రమార్కుల అరాచకం హద్దులు దాటుతోంది.

**71.20 ఎకరాలపై కబ్జాదారుల కన్ను!:**

నల్లగొండ జిల్లా గట్టుప్పల మండలం తేరట్పల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 353లో ప్రభుత్వ రికార్డుల ప్రకారం 71.20 ఎకరాల భారీ చెరువు శిఖరం భూమి ఉంది.ఈ విలువైన ప్రభుత్వ భూమిపై కన్నేసిన కొందరు అక్రమార్కులు యథేచ్ఛగా గత పది సంవత్సరాలనుంచి సుమారు 3 నుంచి 4 ఎకరాల వరకు తన ఆధీనంలోకి తీసుకుని అనధికారికంగా వినియోగిస్తున్నారు.దీనిపై ఫిర్యాదులు రావడంతో రెవెన్యూ,నీటిపారుదల శాఖల అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే









నిర్వహించారు.సదరు 71.20 ఎకరాల భూమి స్పష్టంగా ప్రభుత్వ చెరువు శిఖం భూమి కిందకే వస్తుందని నిర్ధారిస్తూ డీమార్కేషన్ చేసి,హద్దులు నాటి,అధికారికంగా పంచనామా కూడా రూపొందించారు.కానీ,ఈ చట్టబద్ధమైన ఆదేశాలను, అధికారుల సర్వే నివేదికలను ఆక్రమణదారులు పూర్తిగా ధిక్కరించారు. అధికారులే స్వయంగా నాటిన హద్దురాళ్లను,డీమార్కేషన్ గుర్తులను బేఖాతర్ చేస్తూ,వాటిని ధ్వంసం చేశారు.ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే ప్రక్రియకు తీవ్ర ఆటంకాలు కల్పిస్తూ దౌర్జన్యానికి దిగుతున్నారు.

**పోలీస్ స్టేషన్ మెట్లెక్కినా ఫలితం శూన్యం:**

అక్రమార్కుల చట్టవిరుద్ధ చర్యలపై,ప్రభుత్వ భూమి ఆక్రమణపై బాధితులు,ప్రజలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో పలుమార్లు లిఖితపూర్వక ఫిర్యాదులు సమర్పించారు. అయినా స్థానిక ఎస్ఐ నిర్లక్ష్యంతో ఇంతవరకు కనీసం కేసు కూడా నమోదు చేయకపోవడం గమనార్హం.కనీసం విచారణ కూడా జరపకపోవడం వెనుక ఉన్న అసలు మతలబు ఏంటని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.ఫిర్యాదులపై ఎస్ఐ స్పందించకపోవడాన్ని ఆక్రమణదారులు తమకు అనుకూలంగా మార్చుకున్నారు.“పోలీసులుకూడా మనల్ని ఏమీ చేయలేరు” అన్న ధీమాతో మరింత రెచ్చిపోతూ,ఆ భూమిని అనధికారికంగా సాగు చేస్తూ సవాల్ విసురుతున్నారు.

**బాధితుల ఆవేధన,తక్షణ డిమాండ్:**

సర్వే నెంబర్ 353లో 71.20 ఎకరాల శిఖం భూమి ఉందని అధికారులే స్వయంగా గుర్తించి హద్దులు పెట్టారు.మరి ఆ హద్దులను చెరిపేసి,భూమిని ఆక్రమిస్తుంటే అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?చట్టాన్ని ధిక్కరించిన ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు బాధ్యతా యుతమైన సీట్లలో ఉండి,ఫిర్యాదులపై స్పందించకుండా నిర్లక్ష్యంవహించిన స్థానిక ఎస్ఐ పాత్రపై కూడా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి భూఆక్రమణల పర్వానికి,అధికారుల నిర్లక్ష్యానికి జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ తక్షణమే అడ్డుకట్ట వేయాలని స్థానికప్రజలు కోరుతున్నారు.అదేవిదంగా మునుగోడు నియోజకవర్గం మర్రిగూడ మండలం ఎరుగండ్లపల్లి గ్రామం పెద్ద చెరువు 717 సర్వే నెంబర్లో 10 ఎకరాలు,చిన్న చెరువు సర్వే నంబర్ 113లో 24 ఎకరాలు భూ కబ్జాకు గురవుతున్నప్పటికీ ఇరిగేషన్ అధికారులు, రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడంపై అంతర్గత వ్యవహారం తేల్చి చెప్పాలని గ్రామ ప్రజలు జిల్లా అధికారులను కోరుతున్నారు.



**గట్టుప్పల్ తహసీల్దార్ వివరణ:**

గట్టుప్పల మండలం తేరట్పల్లి పెద్ద చెరువు సర్వేనెం 353లో గల71.20 ఎకరాల శిఖం భూమి భూ కబ్జాదారులపై విచారణ జరిపగా,అక్రమానికి గురైనట్లు తేలింది.తక్షణం కేసు నమోదు చేయాలని గట్టుప్పల్ ఎస్ఐ సంజీవరెడ్డికి ఆదేశాలు జారీ చేసినట్లు తహసీల్దార్ రాములు ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు.




## రెయిన్‌బోలో ఘనంగా యోగా దినోత్సవం





**కొండమల్లేపల్లి,జూన్21.ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డులో గల రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం యోగా డే నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు.విద్యార్థులకు ప్రత్యేక యోగా ప్రదర్శనలు,పోటీలను నిర్వహించారు.కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల యోగాసనాలను ప్రదర్శించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులందరూ పలు క్లిష్టమైన ఆసనాలను నైపుణ్యంతో ప్రదర్శించిఆకట్టుకున్నారు.పాఠశాల కరస్పాండెంట్ యం.ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ యోగా అనేది ప్రాచీన భారతీయ సాధన అని,యోగా వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఏకాగ్రత,ఒత్తిడి ఉపశమనం లభిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.ప్రతి నిత్యం యోగా చేయడం అలవర్చుకోవాలని సూచించారు.తద్వారా క్రమశిక్షణ,సహనం,ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చని తెలిపారు.విద్యార్థుల ప్రతిభను,క్రమశిక్షణను పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్ సుల్తానా,యోగా శిక్షకులు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యక్రమంలో కనిపించని గ్రామ శాఖ అధ్యక్షుడు

**సర్పంచ్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న ముఖ్య నాయకులు**

**అనంతగిరి జూన్ 21 ప్రభాత వార్త:** మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ప్రభుత్వ భవనాలు ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పద్మావతీ రెడ్డి పాల్గొన్నారు.దీనిలో భాగంగా ఆదివారం పాలవరం గ్రామంలో అంగన్వాడి, గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ఆమె ప్రారంబ్నిచారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే కార్యక్రమానికి గ్రామ శాఖ అధ్యక్షుడు తో పాటు పలువురు ముఖ్య నాయకులు హాజరు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది.స్థానిక సర్పంచ్ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కార్యక్రమానికి వారంతా గైరాజరైనట్లు తెలుస్తుంది.మండల పార్టీ అధ్యక్షుడు మూసుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో గ్రామంలో స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో నాయకులంతా మమేకమై సర్పంచ్ గెలుపు కోసం క్రియాశీలకంగా శ్రమించారు.సర్పంచ్ ఏకపక్ష నిర్ణయాల కారణంగా గ్రామంలో పార్టీ నష్టపోయే ప్రమాదం ఉందని, సర్పంచ్ నిర్లక్ష్యం కారణంగా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన లోపం కనిపిస్తున్నప్పటికీ పార్టీ నాయకులతో చర్చలు జరుపుకుంటూ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నాడని వారు ఆపుతున్నారు.

# సంక్రాంతి నాటికి తిరుమలాపూర్ చెరువుని నింపే బాధ్యత నాది

**తుర్కపల్లి ,జూన్ 21 ప్రభాతవా ర్త**

సంక్రాంతి నాటికి తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామ చెరువును నింపి బాధ్యత తనదేనని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం తిరుమలాపురం గ్రామంలో ఆయన మాట్లాడుతూ, వచ్చే సంక్రాంతి నాటికి కాలువల ద్వారా నియోజకవర్గంలోని చెరువులన్నింటినీ నింపే బాధ్యత నాది. ప్రతి చెరువును జలకళతో నింపి ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే మా లక్ష్యం అని స్పష్టం చేశారు. రైతుల ఆర్థికాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. పేద కుటుంబాలు సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నామని పేర్కొన్నారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించే ప్రతి సంక్షేమ పథకంలో వారికి ప్రత్యేక స్థానం కల్పిస్తోందన్నారు. గత పదేళ్లలో



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళా భవనాల నిర్మాణం, పేదల గృహావసరాలపై తగిన దృష్టి సారించలేదని విమర్శించారు. రైతులు, మహిళలు ఆత్మగౌరవంతో జీవించే సమాజ నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ దేనికన రేణుక వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దానవత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మమత, జిల్లా కార్యదర్శి సరిత ఉప సర్పంచ్ నూకల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్య క్షుడు చాడ కరు ణాకర్ రెడ్డి, వంగ రాజిెండ్డి, జల్తా రు మధు, వంగ నారాయణరెడ్డి, సము ద్రాల వెంకటేష్, వంగ దయాకర్ రెడ్డి, పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత :ఎమ్మెల్యే పద్మావతి

**అనంతగిరి జూన్ 21 ప్రభాత వార్త:**

గ్రామ పంచాయతీలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసినప్పుడే రాష్ట్రం,దేశం అభివృద్ధి జరుగుతుందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. పాలవరం తండా,పాలవరం,అనంతగిరి,బొజ్జగూడెం తండా, శాంతినగర్, కొత్తగూడెం గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనాలు,అంగన్వాడి భవనాలతో పాటు శాంతినగర్ లోని ఉప ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం ఆయా గ్రామాల సర్పం చ్లుతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత నిస్తోందన్నారు.మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రతి గ్రామంలో బడి, గుడి అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు,చిన్నారులకు పౌష్టికాహారం అందజేస్తున్నట్లు తెలిపారు.చిన్నారులకు మొదటి గురువుగా అంగన్వాడీ టీచర్లు బాధ్యత వహించాలని సూచించారు.అంతకు ముందు త్రిపురవరం గ్రామంలోని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన మనవడి పుట్టు వెంట్రుకలు,ఉప్పలమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునుకు శ్రీనివాసరెడ్డి,నాయకులు కొండపల్లి వాసు,బుర్ర పుల్లారెడ్డి, గోపాల్ రెడ్డి,స్వరూప రెడ్డి,బాబు నాయక్,దేగ కొండయ్య, మధుసూదన్ రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు ,గ్రామశాఖాలు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలిమెర గ్రామ సమస్యలపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశానికి వినతిపత్రం



**కట్టంగూర్, జూన్ 21, ప్రభాతవార్త,**

కట్టంగూర్ మండల పరిధిలోని కలిమెర పరిధిలోని గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్థానిక ప్రజాప్రతి నిధులు, నాయకులు చొరవ చూపు తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం నకిరేకల్ నందు శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశంని గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తూ, వాటితో కూడిన వినతిపత్రాన్ని వారికి అందజేశారు. తేట్టే కుంటకు నీరు చేరేందుకు ఆధారంగా ఉన్న పరడ మన కల్లెడ రెండు కాలువలను వెంటనే రిపేరు చేసి, నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా కాలువల సమస్య ల శాశ్వత పరిష్కారం కోసం ఐ.బి., అసిఫ్ నహర్ కాలువ ఏ.ఈ, పోలీస్ సిబ్బందితో కూడిన మూడు వ్యవస్థల అధికారుల కమిటీని ఏర్పాటు చేయాలని, సత్యనారాయణ పురం బి.టి రోడ్డు పనులను ప్రారంభించాలని, అలాగే గ్రామంలో తాగునీటి అవసరాల కోసం బోరు మోటార్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కలిమెర గ్రామంలో అంతర్గత సి.సి రోడ్ల నిర్మాణంతో పాటు, స్థానిక శివాలయం వద్దకు సి.సి రోడ్డు సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన నిధులను తక్షణమే మంజూరు చేయాలని ఎమ్మెల్యే వీరేశానికి ఈ సందర్భంగా విన్నవించగా అందుకు ఎమ్మెల్యే వేముల వీరేశం అత్యంత సానుకూలంగా స్పందించారు. గ్రామంలోని సమస్యలన్నింటినీ పరిశీలించి, అతి త్వరలోనే నిధులు మంజూరు చేయించి అన్ని పనులను పూర్తి చేయిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యేకి గ్రామస్తుల తరపున నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో కలిమేర గ్రామ సర్పంచ్ తోటకూరి జలజ యాదయ్య, ఉపసర్పంచ్ ఖమ్మంపాటి లింగమ్మ యాదయ్య, ప్రస్తుత వార్డ్ మెంబర్స్, మాజీ ఉపసర్పంచ్‌లు తండు గిరిబాబు గౌడ్, నాగోజు వెంకటచారి పాల్గొనగా... వారితో పాటు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కత్తుల వెంకన్న, సీనియర్ నాయకులు వేముల సత్యనారాయణ, మాజీ వార్డ్ మెంబర్ గద్దపాటి జానకి యాదగిరి, లింగయ్య, ఇతర ముఖ్య నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 24న దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టాపన

## నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం



**కట్టంగూర్, జూన్ 21, ప్రభాతవార్త,**

ఈనెల 24వ తేదీన మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవస్థానంలో శ్రీ చక్ర సహిత దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టాపన మహోత్స వాలు ఘనంగా జరగనున్నాయి. అలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్టాపన సందర్భంగా ఈనెల 22,23 తేదీలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించను న్నారు. 22న గణపతి పూజ, పుణ్యాహవాచనం, అంకు రార్పణ, యాగశాల ప్రారంభం, మండపారాధన, గణపతి హోమం, లక్ష్మీనారాయణ హోమం, దుర్గాదేవి మూల మంత్ర హోమం, అనంతరం అమ్మవారి విగ్రహానికి జలాధివాసం చేయనున్నారు. 23వ తేదీ మంగళవారం దుర్గా సహిత రుద్రహోమం, మన్య సూక్త హోమం, నవగ్రహ హోమం, శ్రీ చక్ర కుంకుమార్చన, రాహుకాల పూజ చేపట్టి అమ్మవారి విగ్రహానికి ధాన్యాధివాసం చేయనున్నారు. అదే రోజు రాత్రి శయాదివాసం చేస్తారు. 24న నూతనంగా ఏర్పాటు చేసిన ఆలయంలో శ్రీ చక్ర సహిత దుర్గాదేవి విగ్రహ ప్రతిష్టాపన చేపట్ట నున్నారు. ప్రతిష్టాపన మహోత్సవాల సందర్భంగా మూడు రోజుల పాటు రోజు మధ్యాహ్నం 1 గంటకు అన్న ప్రసాద వితరణ నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# పేదింటి ప్రతిభకు పెద్దన్నగా మంత్రి కోమటిరెడ్డి అండ

## ఐఐటీ టాపర్ పూజకు రూ.50 వేల సాయం, నాలుగేళ్ల ఫీజుల బాధ్యత స్వీకారం



**నార్కట్ పల్లి ప్రభాతవార్త జూన్ 21** రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటో గ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మరోసారి తన ఉదారతను చాటుకున్నారు.నార్కట్‌పల్లి మండలం ఔరవాణి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం నేపథ్యం గల శివరాత్రి వెంకన్న జ్యోతిల కుమార్తె పూజ ఐఐటీ ప్రవేశాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంక్ సాధించి ప్రతిభను చాటడంతో, మంత్రి ఆమెను అభినందించి రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కష్టాలను అధిగమిస్తూ ఉన్నత లక్ష్యాన్ని చేరుకున్న పూజ విజయాన్ని ప్రశంసించిన మంత్రి, ఆమె భవిష్యత్తు చదువులకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఖరాగపూర్ లో నాలుగేళ్ల విద్యాభ్యాసానికి అవసరమైన కళాశాల ఫీజులను తానే భరిస్తానని ప్రకటించారు. మంత్రి ఇచ్చిన ఈ భరోసాతో పూజ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రతిభతో ఉన్నత శిఖరాలను అధిరోహించిన పూజకు మంత్రి చేయూత అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిభను గుర్తించి ప్రోత్స హించడం ద్వారా మరెందరో విద్యార్థులకు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు.

# శిరస్సు పాపమ్మ మృతదేహానికి దైద రవీందర్ ఘన నివాళి

**చిట్యాల రూరల్, జూన్ 21, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు శిరస్సు ఇద్దయ్య సతీమణి శిరస్సు పాపమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. పాపమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి వెంకన్న గౌడ్, ఉపాధ్యక్షుడు నందిపాటి మహేష్, వార్డు సభ్యుడు ఈరమల్ల దయాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుక్క గణేష్, సింగిల్విండో డైరెక్టర్ బోయపల్లి స్వామి, మాజీ ఉపసర్పంచ్ రుద్రారపు శ్రీను నాయకులు వరికుప్పల వెంకన్న, రుద్రారపు లింగస్వామి తదితరులు ఉన్నారు.






# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శ



**కట్టంగూర్, జూన్ 21, ప్రభాతవార్త,**

కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల గ్రామానికి చెందిన ఫీల్డ్ తాటిపాముల లక్ష్మణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం అయిటి పాముల గ్రామంలోని తాటిపాముల లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంత రం కుటుంబ సభ్యులను ఓదార్చారు. లక్ష్మణ్ మరణం ఆ కుటుంబానికి తీరనిలోటని, ఆ కష్టకాలంలో వారి కుటుంబానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని ఈ సందర్భంగా వేముల వీరేశం హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దపాటి దానయ్య, బెజవాడ సైదులు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో రూ.10 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ఎమ్మెల్యే వేముల వీరేశం



**కట్టంగూర్, జూన్ 21, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండలం రామ చంద్రపురంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న కల్వర్ట్, మట్టి రోడ్డు పనులకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలని, గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య గౌడ్, సర్పంచ్ కె.రాంబాబు, నాయకు లు గద్దపాటి దానయ్య, విజయవాడ సైదులు, అనంతుల సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యోగతోనే ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం

**ప్రతి ఒక్కరూ యోగా వ్యాయామం,**

**ఫిట్నెస్ కు ప్రాధాన్యత ఇవ్వాలి**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు.**





**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త. జూన్ 21** ఆదివారం 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పతంజలి సంస్థ, ఆయుష్ శాఖ, జిల్లా క్రీడాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై యోగాసనాలు వేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజూ 15 నుంచి 20 నిమిషాల పాటు యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చున్నారు. ప్రస్తుతం శారీరక శ్రమ తగ్గడం, ఆహారపు అలవాట్లలో మార్పుల వల్ల అనేక వ్యాధులు వస్తున్నాయని, యోగా, వ్యాయామం, ఫిట్నెస్కు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. తాను చదువుకునే రోజుల్లో పెద్దలు "డబ్బు కంటే ఆరోగ్యమే మహాభాగ్యం" అని చెప్పేవారని గుర్తుచేస్తూ, నేటి విద్యార్థులు ప్రతిరోజూ ఆటలతో పాటు, యోగా అలవాటు చేసుకోవాలని అన్నారు. భావి భారత పౌరులైన పిల్లలు ఆరోగ్యంగా, దృఢంగా ఎదగాలని , ప్రతి పాఠశాల, ప్రతి కాలనీలో యోగా నిర్వహించేలా చర్యలు తీసుకునే దిశగా కృషి చేస్తామని తెలిపారు. యోగా గురువులు ఆరోగ్యవంతమైన భావి తరాలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ సందర్భంగా పతంజలి సంస్థ ప్రతినిధి కర్నాటి విజయకుమార్ మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో యోగా గురువులను, సేవలందించిన పలువురిని జిల్లా కలెక్టర్ సన్మానించారు. అనంతరం అంతర్జాతీయ ఒలింపిక్ డే సందర్భంగా నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి రమేష్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్, వైద్యాధికారి రాహుల్ , జిల్లాక్రీడల అధికారి అక్బర్ అలీ, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర, పతంజలి సంస్థ శ్యాంసుందర్, ఆయుష్ శాఖ సుభాషిని, స్థానిక కార్పొరేటర్ సుభాష్, క్రీడాశాఖ అధికారులు, ప్రతినిధులు, యోగా గురువులు, విద్యార్థులు, క్రీడాకారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్(యుజీ)2026 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**– ప్రశాంత వాతావరణంలో పరీక్ష నిర్వహణకు పటిష్ట భద్రత..**



**నల్గొండ, ప్రతినిధి ,ప్రభాతవార్త, జూన్ 21** జిల్లాలో నిర్వహిస్తున్న నీట్(యుజీ)) 2026 రీఎగ్జామినేషన్ సందర్భంగా నల్గొండ పట్టణంలోని ఎన్.జీ. కళాశాల పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, పరిశీలించారు. పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లు, పోలీసు బందోబస్తు, అభ్యర్థుల ప్రవేశ ప్రక్రియలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో భారతీయ నాగరిక సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 163 అమల్లో ఉన్నందున ఎవరూ గుంపులుగా నిలబడకూడదని, పరీక్షా కేంద్రాల వద్ద అనవసర రద్దీ సృష్టించవద్దని సూచించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొంటున్న పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, పరీక్షా పత్రాలు కేంద్రాల నుంచి స్ట్రాంగ్‌రూమ్‌కు భద్రంగా చేరే వరకు నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. పరీక్షల పారదర్శకత, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాస్తున్నారని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. పరీక్షల విజయవంతమైన నిర్వహణకు అభ్యర్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## చిట్టీల బాధితులకు అండగా నార్కట్‌పల్లి సర్పంచ్, పాలకవర్గం

**న్యాయం చేస్తామని హామీ**

**నార్కట్ పల్లి ప్రభాతవార్త జూన్ 21** చిట్టీల వ్యవహారంలో నష్టపోయిన బాధితులు గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ ను, పాలకవర్గ సభ్యులను కలిసి తమ సమస్యను వివరించారు. తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధితుల విన్నపాన్ని శ్రద్ధగా విన్న సర్పంచ్ భరత్ కుమార్, పాలకవర్గ సభ్యులతో కలిసి సమస్యను పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చట్టపరంగా అవసరమైన చర్యలు తీసుకుంటూ బాధితుల ప్రయోజనాలను కాపాడేందుకు సహకరిస్తామని తెలిపారు. సర్పంచ్, పాలకవర్గం సభ్యులు ఇచ్చిన భరోసాతో బాధితులు కొంత ఊరట వ్యక్తం చేశారు. సమస్యకు త్వరితగతిన పరిష్కారం లభించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



## యోగతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

**వైద్యాధికారి డాక్టర్ నేహా**



**కేతేపల్లి, ప్రభాతవార్త .జూన్ 21,** ప్రతిరోజూ యోగాభ్యాసం చేయడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభించి సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని కేతేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నేహా అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆదివారం కేతేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ శిక్షకుడు రామలింగం సిబ్బందితో యోగాసనాలను వేయిస్తూ, యోగ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం యోగ సాధన చేయడం ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గి ప్రశాంత జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. యోగ మన జీవనశైలిలో భాగమైతే అనేక రకాల ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, యోగను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగ ఎంతో దోహదపడుతుందని, యువతతో పాటు అన్ని వయస్సుల వారు యోగ సాధన చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఆదిలక్ష్మి, శోభారాణి, సైదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన మిత్ర బృందం

చింతపల్లి, జూన్ 21 (ప్రభాత వార్త):



చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి కష్టకాలంలో అండగా నిలుస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు పాత మిత్రులు. 200304 విద్యా సంవత్సరంలో చింతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలిసి పదో తరగతి చదివిన విద్యార్థులు తమ స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. చింతపల్లి గ్రామానికి చెందిన కొంగల రాము ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆయనకు భార్యతో పాటు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న రాము ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న 200304 బ్యాచ్‌కు చెందిన స్నేహితులు స్పందించి, తమలో తాము చందాలు సేకరించి రూ.25000 ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. ఆదివారం రాము భార్యకు ఆ మొత్తాన్ని అందజేసి, భవిష్యత్తులోనూ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన మిత్రబృందం సేవాభావాన్ని గ్రామస్థులు, పలువురు ప్రముఖులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కడారి రవికాంత్, బొడ్డుపల్లి యాదగిరి, సాయిప్రసాద్, ఆనంద్, బొడ్డుపల్లి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామదేవతల ఆలయాల వార్షికోత్సవాలు

**మారెమ్మ అమ్మవారిని దర్శించుకున్న చిరుమర్తి మనోజ్**

**నార్కట్ పల్లి ప్రభాతవార్త జూన్ 21** నార్కట్‌పల్లి పట్టణంలోని ఐదు



గ్రామదేవతల ఆలయాల పునఃప్రతిష్ఠ జరిగి సంవత్సరం పూర్తైన సందర్భంగా ఆలయాల వార్షికోత్సవాలు ఆదివారం నుండి ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా బత్తులు గ్రామస్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంలోని అన్ని అమ్మవార్ల ఆలయాల్లో విశేష అలంకరణలు చేపట్టి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. బోనాల సమర్పణ కార్యక్రమం అత్యంత వైభవంగా సాగింది. చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ , మారెమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక మొక్కులు చెల్లించి, పట్టణ ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాల కోసం ప్రార్థనలు చేశారు. గ్రామదేవతల ఆశీస్సులతో పట్టణం సుభిక్షంగా ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా అవసరం

**అడ్డగూడూరు, జూన్ 21 (ప్రభాత వార్త):**

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా ఎంతో అవసరమని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు ననుబోతు సైదులు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ననుబోతు సైదులు మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాలను మెరుగుపరుచుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల్లో ఏకాగ్రత పెంపొందించడంతో పాటు చదువులో మెరుగైన ఫలితాలు సాధించేందుకు, ఉద్యోగులు తమ పనిలో సామర్థ్యాన్ని పెంచుకునేందుకు యోగా ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. నేటి వేగవంతమైన జీవనశైలిలో పెరుగుతున్న



ఒత్తిడి, ఆందోళనలను తగ్గించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన వ్యక్తులు, ఆరోగ్యవంతమైన కుటుంబాలు ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూరాకుల వెంకటేశ్వర్లు, గోదెల సోమన్న, కొత్తోజు నవీన్ కుమార్, లింగాల నరసింహ గౌడ్, మరాటి కుమారస్వామి, అనంతచారి, విద్యార్థులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు




## యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుదల



**బీబీనగర్, జూన్ 21 ప్రభాతవార్త :**

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే, సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆధ్వర్యంలో యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డా. గాయత్రి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యోగా ప్రాముఖ్యత, ఆరోగ్య పరిరక్షణలో యోగా పాత్రపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యోగా ఇన్‌స్ట్రక్టర్లు కె. సంధ్య, టి. సంధ్య, కాశీనాథ్, స్వప్నలు వివిధ యోగాసనాలు, ప్రాణాయామ పద్ధతులను ప్రదర్శించి వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను సాధించవచ్చని తెలిపారు. యోగా మనిషిలో ఏకాగ్రతను పెంపొందించడమే కాకుండా జీవనశైలిని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుతుందని పేర్కొన్నారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదాతల సేవలు సమాజానికి ఆదర్శం

..ఇన్స్పెక్టర్ బానోత్ కాశీరాం.

**వలిగొండ, జూన్ 21ప్రభాతవార్త:**

రక్తదాతలు చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని, వారి సేవాభావం ఎంతో గొప్పదని ఇన్స్పెక్టర్ బానోత్ కాశీరాం అన్నారు. ఆదివారం వలిగొండ మండలం తుర్కపల్లి గ్రామంలో మాతృదేవోభవ - పితృదేవోభవ సేవా సంస్థ 7వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో రక్తదానం చేసిన రక్తదాతలకు "బెస్ట్ సర్వీస్ అవార్డులు" ప్రదానం చేశారు. అలాగే ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెగా ఉచిత వైద్య శిబిరాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇన్స్పెక్టర్ బానోత్ కాశీరాం మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ప్రాణాలను కాపాడే రక్తదాతలు నిజమైన సేవామూర్తులని కొనియాడారు. రక్తదానం అనేది అత్యున్నత మానవతా సేవ అని, ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని సూచించారు. రక్తదాతలను సన్మానించడం ద్వారా సమాజంలో మరింత మంది యువత సేవా కార్యక్రమాల వైపు ఆకర్షితులవుతారని అన్నారు. అనంతరం నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో పలువురు వైద్యులు ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన సూచనలు అందజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని ఆయన పేర్కొన్నారు. మాతృదేవోభవ - పితృదేవోభవ సేవా సంస్థ



వ్యవస్థాపకులు కురుమేటి నవీన్ మాట్లాడుతూ, సంస్థ స్థాపన నుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రక్తదాతలకు బెస్ట్ సర్వీస్ అవార్డులు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, యువకులు, రక్తదాతలు, వైద్య బృందం సభ్యులు, గ్రామస్తులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## యోగాతోనే మానసిక శారీరక ప్రయోజనాలు



యోగా గురువు కొండే రాములు

భువనగిరి రూరల్ జూన్ 21 ప్రభాతవార్త అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం భువనగిరి మండలం అనంతారం గ్రామ పరిధిలోని శారదా ఇంజనీరింగ్ కళాశాల, కస్తూరిబా గురుకుల పాఠశాలలో యోగా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యోగ గురువు కుండె రాములు హాజరై విద్యార్థులతో కలిసి యోగ ఆసనాలు వేశారు. యోగా వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చిర్కా సురేష్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్, వడ్డబోయిన వెంకటేష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు, రెడ్డినాయక్ తండా ఉపసర్పంచ్, ఉపసర్పంచుల పోరం మండల అధ్యక్షుడు ధరావత్ వెంకటేష్ నాయక్, యువ మోర్చా జనరల్ సెక్రటరీ భువనగిరి సిద్దులు గౌడ్, సీనియర్ నాయకులు మచ్చ శంకర్, కటుకూరి కార్తీక్, బత్తిని భాస్కర్, కిషన్ తదితరులు పాలుగొన్నారు

## యాదాద్రి, సూర్యాపేట జిల్లాల్లో నేడు మంత్రి జూపల్లి పర్యటన

**భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:**

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం (నేడు) యాదాద్రిభువనగిరి, సూర్యాపేట జిల్లాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు. రాష్ట్రంలోని చారిత్రక, ఆధ్యాత్మిక, బౌద్ధ వారసత్వ కట్టడాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో మంత్రి పర్యటనకు ప్రాధాన్యత నెలకొంది. ఈ సందర్భంగా పర్యాటక అభివృద్ధి, వారసత్వ సంపద పరిరక్షణ, మౌలిక సదుపాయాల విస్తరణకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. పర్యటనలో భాగంగా ఉదయం భువనగిరి పట్టణంలోని భువనగిరి కోటలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న పనుల పురోగతిని సమీక్షించి, పర్యాటకులను ఆకర్షించేలా చేపట్టాల్సిన అదనపు చర్యలపై అధికారులకు సూచనలు చేయనున్నారు. అనంతరం సూర్యాపేట జిల్లాలోని ప్రసిద్ధ ఫణిగిరి బౌద్ధ క్షేత్రంలో సంరక్షణ, పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. బౌద్ధ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించడంతో పాటు అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించనున్నారు. మధ్యాహ్నం గాజులబండ బౌద్ధ క్షేత్రంను సందర్శించి అక్కడ చేపట్టనున్న సంరక్షణ, పునరుద్ధరణ పనులను ప్రారంభించనున్నారు. ఫణిగిరి, గాజులబండ ప్రాంతాలను బౌద్ధ పర్యాటక సర్క్యూట్‌లో భాగంగా అభివృద్ధి చేసే అవకాశాలపై అధికారులు, పురావస్తు శాఖ ప్రతినిధులతో చర్చించనున్నట్లు సమాచారం. తదుపరి యాదాద్రిభువనగిరి జిల్లాలోని చారిత్రక, ఆధ్యాత్మిక క్షేత్రమైన కొలనుపాక సోమేశ్వరాలయంను సందర్శించి ఆలయ పరిసరాల్లో పర్యాటక, వారసత్వ అభివృద్ధి పనులు, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.

## బిజెపి ధార్మిక సెల్ జిల్లా అధ్యక్షుడిగా జంగారెడ్డి

**బీబీనగర్, జూన్ 21 ప్రభాతవార్త**



భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ జిల్లా అధ్యక్షులుగా బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి సురకంటి జంగారెడ్డి నియమితులయ్యారు. సందర్భంగా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సందర్భంగా నూతన ధార్మిక సెల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సురకంటి జంగారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతా నికి తన వంతు కృషి చేస్తూ ధార్మిక రంగంలో బిజెపి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ రాష్ట్ర నాయకులు కొలను లక్ష్మారెడ్డి, జిల్లా ఓబీసీ కార్యదర్శి వసులాది రామచందర్, ముస్కే సుధాకర్ రెడ్డి, సంకూరి శ్రీకాంత్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మండల కోశాధికారి పాదం గణేష్ రావు, వార్డు సభ్యు లు ఎరుకల శ్రీకాంత్ యాదవ్, బూత్ అధ్యక్షులు బర్మా గణేష్, జల్లి సాయి దత్త, అభిలాష్, వసులాది శ్రీకాంత్, దుంప శ్రీధర్, కవాడి నాగరాజు, ధరావత్ నరేందర్, నాయక్ సోషల్ మీడియా ఇన్చార్జ్ నకీర్తి శ్రీకాంత్, బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షునిగా వడ్డే సైదిరెడ్డి

**మాడుగులపల్లి, జూన్ 21 ప్రభాత వార్త**

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షునిగా చెరువు పల్లి సర్పంచ్ వడ్డే సైదిరెడ్డి ని, ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు, ఉపాధ్యక్షులు గా,గజలా పురం సర్పంచ్ బ్రమ్మనుల రోజా, పాముల పాడు సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య,కల్వల పాలెం సర్పంచ్ చిట్యాల సునీతను, ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శులుగా, ఆరూరి నరేష్, రాయించు జానయ్య, కూరెళ్ల నాగమణి, అండెం రేణుకలను, కార్యదర్శి గా,



బొబ్బిలి కావ్య, కొత్త దశరథ లను ఎన్నుకొన్నట్లు, వడ్డే సైదిరెడ్డి తెలిపారు.కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, కళ్ల శ్రీనివాస్ రెడ్డి. తదితరులున్నారు.

## మిర్యాలగూడ



వార్త

# జయశంకర్ సార్ ఆశయ సాధన కృషి చేయాలి

**మిర్యాలగూడ,జూన్ 21. ప్రభాతవార్త:.**

తెలంగాణ తొలి మలి ఉద్యమకారుడు, సిద్ధార్థకర్ష ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ ఆర్ )అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షల ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు తన జీవితాంతం అంకితభావంతో ఋషి చేసిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అన్నారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన చూపిన దారిలోనే తెలంగాణ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అదే ఆయనకు నిజ మైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ముదిరెడ్డి నర్సి రెడ్డి, పిడి కన్నెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ స్థానిక ప్రజా ప్రతినిధు లు, పార్టీ నాయకులు కార్యకర్తలుఉన్నారు. ర్య కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు బారాస ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి



మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం ప్రత్యేక తెలంగాణ సాధన కొరకు జరిగిన ఉద్యమా నికి మనో బలాన్ని అందించి రాష్ట్ర సాధనకు కృషిచేసిన ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బారాస పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ, నాయకులు అన్న బీమోజు నాగార్జున చారి, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఘనంగా యోగ వేడుకలు



**మాడుగులపల్లి, జూన్ 21 ప్రభాతవార్త**

మండలంలోని కస్తూర్బా గాంధీ భాలికల పాఠశాలలో, ఆదివారం నాడు,12 వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్, (ఎస్ ఓ ) సునీత తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, యోగ మానవ జీవితంలో ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉందని, ఆరోగ్యవంత మైన జీవితానికి యోగ ఎంతగానో ఉపయోగ పడుతుందని, ప్రతి సంవత్సరం జూన్ 21న ప్రపంచ వ్యాప్తంగా యోగ దినోత్సవం జరుపుకోవడం ఉత్సాహంగా ఉందని తెలిపారు. కార్యక్రమం లో వ్యాయమ ఉపాధ్యాయిని, విద్యార్థినిలు తదితరు లున్నారు.

## యోగాతో మానసిక శారీరక దృఢత్వం

**మిర్యాలగూడ, జూన్ 21 ప్రభాతవార్త**



యోగాతో మానసిక శారీరక దృఢత్వం అలవడుతుందని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కరెస్పాండంట్ జయరాజు అన్నారు. ఆదివారం ఇంటర్నేషనల్ యోగ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న పాఠశాలలో యోగా డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కేకే జయ రాజన్ మాట్లాడుతూ యోగా విద్యార్థినీ విద్యార్థులకు ఎంతో అవసరమైన విద్య అని యోగ ద్వారా విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపకశక్తి మానసిక ఉల్లాసాన్ని ఇస్తుంది అన్నారు. ప్రతి విద్యార్థి యోగాలో భాగస్వామ్యం పెంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కేకే జీన్సీ జయరాజు, హెచ్ఎం యోగా మాస్టర్ సుజయ్ కుమార్ ఐఐటి ఇంచార్జ్ ప్రసాద్, రాధిక, పిఈటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ సార్ ఆశయ సాధన కృషి చేయాలి

**మిర్యాలగూడ,జూన్ 21. ప్రభాతవార్త:.**

తెలంగాణ తొలి మలి ఉద్యమకారుడు, సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ ఆర్ )అన్నారు. ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షల ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు తన జీవితాంతం అంకితభావంతోకృ షి చేసిన మహోన్నత వ్యక్తి జయశంకర్ సార్ అన్నారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన చూపిన దారిలోనే తెలంగాణ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని అదే ఆయనకు నిజ మైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, ముదిరెడ్డి నర్సి రెడ్డి, పిడి కన్నెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ స్థానిక ప్రజా ప్రతినిధు లు, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు. బారాసఆ ధ్వర్యం లో..... తెలంగాణ సిద ్ధాంత కర్త ఆచార్య కొత్తపల్లి జయశం కర్ సార్ వర్ధంతి వేడుకలు బారాస ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం ప్రత్యేక తెలంగాణ సాధన కొరకు జరిగిన ఉద్యమా నికి మనో బలాన్ని అందించి రాష్ట్ర సాధనకు కృషిచేసిన ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బారాస పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ, నాయకులు అన్న బీమోజు నాగార్జున చారి, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించాలి

**ఎన్ బీఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్ధార్థ**



**మిర్యాలగూడ, జూన్ 21. ప్రభాతవార్త:.**

క్రీడాకారుల్లో క్రమశిక్షణ, పట్టుదల, నైపుణ్యాలు పెంపొందించేందుకు వారిలో దాగివున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు క్రీడాకారులను ప్రోత్స హించాలని బారాస రాష్ట్ర యువ నేత, ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. మిర్యాలగూడ మండలం తుంగపాడు గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో భాగంగా బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని దాత ఎస్వీ మోటార్స్ కోమ కి ఈ వి హబ్ యజమాని తుమ్మల ఫణికుమార్ జట్టుకు అందిస్తున్న ద్వితీయ బహుమతిని, షీల్డ్ ని విజేతలకు అందజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔత్సాహికులైన గ్రామీణ క్రీడాకారులను ప్రోత్స హించేందుకు నిర్వాహకులు క్రీడల్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు క్రీడలను క్రీడా స్ఫూర్తితో ఆడి గెలుపు, ఓటములు సమానంగాతీసుకొని ఓటమి గెలుపు కు నాందిగా భావించి పట్టుదలతో తమ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణికుమార్, గోవర్ధన్, లక్ష్మయ్య, శ్రీను, ఎర్రబోలు శ్రీనివాస్ రెడ్డి, అనంతరెడ్డి, కంచుగంట్ల లింగయ్య యాదవ్, వల్లంపట్ల వినోద్, రమావత్ వినోద్ నాయక్ తదితరులు ఉన్నారు

## యోగతో సంపూర్ణ ఆరోగ్యం

**మిర్యాలగూడ, జూన్ 21 ప్రభాతవార్త**

యోగతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్ఎస్పీ క్యాంప్ గ్రౌండ్ లో ఆరోగ్య భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన12వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు యోగాసనాలు చేసి, కార్యక్రమంలో పాల్గొన్న వారితో కలిసి యోగాభ్యాసం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యోగ భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమన్నారు.యోగ కేవలం శారీరక ఆరోగ్యానికే కాకుండా మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆధ్యాత్మిక వికాసానికి కూడా ఎంతో దోహదపడుతుందని అన్నారు. ప్రస్తుత కాలంలో ఒత్తిడితో కూడిన జీవన విధానంలో ప్రతి ఒక్కరూ యోగను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగ ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం



సాధ్యమవుతుందని, యువతతో పాటు అన్ని వయసుల వారు యోగాభ్యాసాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, న్యాయవాది శ్రీనివాసరావు, కిసాన్ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సి రెడ్డి, జిల్లా మాస్టర్ ట్రైనర్ గుడిపాటి కోటయ్య యాదవ్, కోల సైదులు ముదిరాజ్, ఆరోగ్య భారతి ప్రతినిధులు, ప్రవ ఖులు,ప్రజాప్రతినిధులు, క్రీడా సంఘాల నాయకులు, యోగా శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను పెంపొందించుకోవాలి

### తెలంగాణ ప్రాంత సహకార్య వాహ ఎర్ర నర్సింగ్



**నేరేడుచర్ల జూన్ 21 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు విలువలు పెంపొందించుకోవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ తెలంగాణ ప్రాంత సహకార్య వాహ ఎర్ర నిర్సంగ్ అన్నారు. ఆదివారం స్థానిక అన్నపూర్ణ సమత విశ్వేశ్వర ఆలయంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సదస్సు సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై భారతమాత చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం మాట్లాడుతూ పంచ పరివర్తన అంటే సామాజిక సమరత, కుటుంబ ప్రబోధన్, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ పౌర విధులు అందరూ పాటిస్తూ అమలు చేసినట్లయితే నేటి సమాజంలో మార్పు తీసుకురావచ్చు అని తెలిపారు. సామాజిక సమరత నేటి సమాజంలో కులం వర్గం అనే తేడాలు లేకుండా అందరూ సమానమే అనే భావన పెంపొందించడం ప్రధాన లక్ష్యం అన్నారు. ఉమ్మడి కుంటుంబాలు బలోపేతం చేయాలని చిన్న తనం నుంచే ప్రతి ఒక్కరిలో భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు, పెద్దల పట్ల గౌరవం పెంపొందించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ప్రాంతీయ బాషను భవిష్యత్తు తరాలకు అందించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విదేశీ వస్తువులకు దూరంగా ఉండి స్వదేశీ వస్తువులను ప్రోత్స హించాలన్నారు. ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించడం తమ వంతు దేశానికి సేవ చేయడం అదృష్టంగా భావించా లన్నారు. ఇలా పంచ సూత్రాలు అమలు చేసినట్లయితే యసమాజంలో సమూల మార్పుల తీసుకోవాడనాకి అవకాశం ఉందన్నారు. ఈసమావేశంలో నల్గొండ విభాగ సంఘచాలక్ గార్లపాటి వెంకటయ్య, పులిజాల వెంకటరమణ రావు, పట్టణ కార్యవాహ గెల్లి శ్రీనివాస్, వీరవెల్లి కోటేశ్వర రావు, బాల వెంకటేశ్వర్లు, దూళిపాళ ధనుంజయనాయుడు, ఇంజమూరి రాములు, చందా సుధాకర్ రెడ్డి, రాము, సంపత్; సత్యనారాయణ రెడ్డి, వెంకటరెడ్డి, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్ రెడ్డి, రాంబాబు, జెట్టి వెంకన్న, రాము, బాలకృష్ణ పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధనుంజయ నాయుడు



**నేరేడుచర్ల జూన్ 21 ప్రభాతవార్త** తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు అన్నారు. ఆదివారం జయశంకర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఆయన చిత్రపటానికి మాజీ సర్పంచ్ లు ఆకారపు వెంకటేశ్వర్లు, పల్లెపంగ నాగరాజులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించిన సందర్భంగా మాట్లాడుతూ బాల్యం నుంచే తెలంగాణ అస్తిత్వం కోసం, సామాజిక రాజకీయ చైతన్యం కోసం అందుకు తగ్గ భావజాల వ్యాప్తిని కొనసాగించిన నిస్వార్ణ మేధావి తెలంగాణ సాత్వికుడు జయశంకర్ అని కొనియాడారు. నేటి యువత జయశంకర్ ఆశయాల కోసం కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య, ఏవైఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మాజీ మర్కెట్ చైర్మన్ ఇంజమూరి యశోద రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, సీఐటీయు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, ఏఐటీయుసీ నాయకులు ముత్యాల భాస్కర్, శేఖర్ నాయక్, కొప్పు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## నేరేడుచర్లలో ఘనంగా యోగా దినోత్సవం

### నేరుడుచర్ల జూన్ 21 ప్రభాతవార్త





అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నేరేడుచర్ల పట్టణంలో మండలంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు, స్థానిక మున్సిపల్ కార్యాలయంలో, శిశు మందిర్ స్కూల్ ఆవరణలో, మండలంలోని దిర్శించర్ల, నేరేడుచర్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యోగా సాధన చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం, మేధస్సును పెంచే శక్తి ఉందన్నారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి, కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, పుట్లూరి సత్యనారాయణ రెడ్డి, దిర్శించర్ల సర్పంచ్ బుర్రి శ్రీనివాస్, ఉపాధ్యాయులు చల్లా ప్రభాకర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది ఏ. లీనా, హరిసాగర్, ఆశా వర్కర్లు ఉష, మాధవి, రాజేశ్వరి, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూర్యఅర్చనలు, గోమాతకు ప్రత్యేక పూజలు

### మేళ్ళచేరువు జూన్ 21 ప్రభాతవార్త:

స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభూ శంభులింగేశ్వర స్వామి, శ్రీగోదాభూనీల సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో ఆదివారం సంధర్భముగా సూర్యదేవునికి ప్రత్యేక అర్చనలు, అభిషేకములు, హారతులు, సూర్య నమస్కారములు, గోమాతలకు విశేష పూజలు, ఆదివారం సందర్భముగా గ్రామదేవతలు అయిన ముత్యాలమ్మ, అంకమ్మ, ఎల్లమ్మ, బంగారమ్మతో పాటు పలుగ్రామదేవతల ఆలయాలలో కుంకుమార్చనలు, విశేష పూజలను శాస్త్రోక్తముగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, బాణూకిరణ్శర్మ, సాయిూమహేశ్ శర్మ, నరగిరినాధుని నరసింహాచార్యులు, రంగబట్టరాచార్యులు, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమా చార్యులు, నల్లాన్చ క్రవర్తులు వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషాచార్యులు భక్తులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు యోగా చేస్తే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది

**మేళ్ళచేరువు జూన్ 21 ప్రభాతవార్త:** స్థానిక మైహోమ్ ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ ప్రంగణములో ఆదివారం జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలలో పరిశ్రమ హెడ్ నందనమూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయటంవలన సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, మానసీక ప్రశాంతత ఉంటుందని, మధుమేహం, బరువు పెరగటంతో పాటు గుండెసమస్యలు, ఊపిరితిత్తుల శ్వాససమస్యలు దరిచేరవని శరీరములో వాపుల ఉన్నా సమస్యలు ఉన్నా తగ్గుముఖం పడతాయని, యోగా సర్వరోగ నివారినిగా భావించాలని అన్నారు. పరిశ్రమలోని ఉద్యోగులు, కార్మికులు, కుటుంబాలసభ్యులు, ప్రతినిత్యం యోగా కోసం కొద్ది సమయమైనా తప్పనిసరిగా శ్రద్ధగా కేటాయించాలని కోరారు. పరిశ్రమలోని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, కాలనీలో గల కుటుంబాల సభ్యులు, పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మండలములోని అన్ని గ్రామాలలో అన్ని సిమెంట్ పరిశ్రమలలో ప్రయివేటు పాఠశాలల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలను శ్రద్ధగా నిర్వహించారు.




## యోగాతో మానసిక ప్రశాంతత శారీరక ఉల్లాసం

### హుజూర్ నగర్ టౌన్, జూన్ 21, ప్రభాతవార్త :



ప్రతిరోజు యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, శారీరక ఉల్లాసం సొంత మవుతుందని హుజూర్ నగర్ పోస్టుమాస్టర్ వీరారెడ్డి అన్నారు. ఆదివారం ప్రపంచ యోగ దినోత్సవం సందర్భంగా యోగ డే వేడుకలలో భాగంగా పోస్టల్ సిబ్బందితో కలిసి ఆయన యోగాసనాలు వేశారు అలాగే యోగ లోగో ను ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యోగా ను ప్రతి ఒక్కరూ జీవన విధానంలో భాగంగా మార్చుకో వాలన్నారు. యోగ చేయ డం వల్ల ఎన్నో రకాల వ్యాధులను దూరం చేసుకుని మంచి ఆరోగ్య వంతంగా జీవించవచ్చు అన్నారు. ఈ కార్య క్రమంలో పోస్టల్ అసిస్టెంట్ దొంత గాని శ్యామ్ సన్, అశోక్, ఎంఏ మతిన్, నరేందర్, శివ, బాల కోటయ్య, వెంకటేష్, రాజేష్, ఉదయ్, శిరీష, లక్క వెంకన్న, పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విజయవంతమైన మరోసాధారణ ప్రసవం

### నేరేడుచర్ల జూన్ 21 ప్రభాతవార్త



నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పాలకవీడు మండలం లోని యల్లాపురం గ్రామానికి చెందిన ఎస్.కే. రేష్మ సురక్షితంగా సాధారణ ప్రసవం ద్వారా 3.2 కిలోల బరువున్న పండంటి మగ శిశువుకు జన్మనిచ్చారు,వైద్యాధికారి పున్న నాగిని ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సమిష్టి కృషితో ప్రసవం విజయవంతంగా నిర్వహించారు, గర్భధారణ కాలం నుండి ప్రసవం వరకు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న నాణ్యమైన వైద్య సేవలు, నిరంతర పర్యవేక్షణ వల్ల ఈ ప్రసవం సాఫీగా జరిగిందని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య అధికారినిపున్న నాగిని మాట్లాడుతూగర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, సురక్షిత మాతృత్వం కోసం క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు,ఏ ఎన్ ఎంలు, స్టాఫ్ నర్సులు, ఆశా కార్యకర్తలు , వైద్య సిబ్బంది తల్లీబిడ్డలకు శుభాకాంక్షలు తెలిపారు

## కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి మోతిలాల్ భరోసా

### పాలకీడు, జూన్,21, ప్రభాతవార్త

పాలకీడు మండలంలోని బొత్తల పాలెం గ్రామానికి చెందిన వలపట్ల గురవయ్య అలియాస్ దాసు కుటుంబానికి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, పాలకీడు మాజీ జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ నాయక్ ఆదివారం రూ 10 వేలు ఆర్థిక సహకారం అందజేశారు. ఈ సందర్భంగా మోతిలాల్ మాట్లాడుతూ నికార్సైన కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేస్తున్న గురువయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమన్నారు. పేదరికంతో ఆ కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి రాగా గురువయ్య కుటుంబానికి తన వంతు సహకారం అందించాలని భార్య సృజన ను కలిసి పరామర్శించి ఆర్థిక సహాయం అందించి నట్లు తెలిపారు.గురువయ్య కుటుంబ దీనస్థితిని మంత్రి ఉత్తమ్ కు వివరించి మరింత సహకారం అందించేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బొత్తలపాలెం, జాన్ పహాడ్, దేవ్లా తండా, చెరువు తండా సర్పంచులు అందె సంధ్య రాణి రాజు,కవిత కిరణ్ నాయక్, సురేష్, లక్ష్మీ సైదా బొత్తల పాలెం ఉపసర్పంచ్ సైదిరెడ్డి, వార్డ్ మెంబర్ అంజి నాయకులు సైబాల్, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో మానసిక చింతన దూరం



**మునగాల, జూన్ 21, ప్రభాతవార్త :**

ఆధ్యాత్మికతతో మానసికచింతన దూరం చేయవచ్చని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని నరసింహుల గూడెం గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకొని విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహిస్తున్న గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కంఠ మహేశ్వర స్వామి దేవాలయాన్ని , యాదవుల కులదైవం గంగమ్మ తల్లి దేవాలయాలను చూశారు. ఈ సందర్భంగా కంఠమహేశ్వర స్వామి దేవాలయం , గంగమ్మ తల్లి దేవాలయం నందు ఆమె స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం ఆమె మాట్లాడుతూ గౌడ కులస్తులు, యాదవ కులస్తులు తమ కుల ఆరాధ్య దైవమైన కట్టమహేశ్వర స్వామి, గంగమ్మ తల్లి దేవాలయాలను నిర్మాణం చేసుకొని, వైభవంగా ఉత్సవాలను నిర్వహించుకోవడం శుభ సూచికమన్నారు.దేవాలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. తదుపరి గ్రామంలో సోలార్ వీధిలైట్లు ఆమె ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంచెం ఇందిర నరసయ్య , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల జానకి రెడ్డి,ఎలక నరేందర్ రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి జూలకంటి విజయలక్ష్మి ,మాజీ సర్పంచ్ జూలకంటి కొండారెడ్డి, ఉయ్యాల నరసయ్య, రాపోలు సూర్యనారాయణ, గణేష్, సైదా తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుంది: ప్రభుత్వ విప్

**తుర్కపల్లి, జూన్ 21 ప్రభాతవార్త**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మహిళల సాధికారత మోలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తుర్కపల్లి మండలం బిలియా నాయక్ తండాలో మహిళా సంఘ భవన నిర్మాణానికి మాదాపూర్ గ్రామంలో మహిళా సంఘ భవనానికి రుస్తాపురం గ్రామంలో మహిళా సంఘం భవనానికి రాంపూర్ గ్రామంలో మహిళా సంఘ భవనానికి తిరుమలాపూర్ గ్రామంలో మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన చేశారు అనంతరం ములకలపల్లి గ్రామంలో ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా సంఘాల అభివృద్ధికి తోడ్పడే విధంగా మహిళా సంఘ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్టు తెలిపారు మహిళల ఆర్థిక సామాజిక సాధికారతకు మహిళా సంఘాలు కీలకమని వారి కార్యకలాపాలకు అవసరమైన మోలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల దేశ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పట్టుబట్టలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు కుటుంబాలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ యాట పొట్టేలును అందజేసి ఆశీర్వదించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు పేదలకు సొంత ఇంటి కలను సహకారం చేయాలని ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని అన్నారు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి మహిళా సాధికారత మోలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత నిస్తుందని అన్నారు మహిళా సంఘాల భవనాలు నిర్మాణం పూర్తయిన తర్వాత సంఘాల కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా సాగుతాయని గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు గ్రామాల్లో నిర్మిస్తున్న మహిళా శక్తి భవనాలను 90 రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తుందని మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ డిసిసి వైస్ ప్రెసిడెంట్ భాస్కర్ నాయక్ ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సదస్సును విజయవంతం చేయాలి



**యాదగిరిగుట్ట, జూన్ 21 ప్రభాతవా**

రాష్ట్ర పద్మశాలి ఉద్యోగుల సంఘం సదస్సును విజయవంతం చేయాలని పద్మశాలి ఉద్యోగుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పెండెం శ్రీనివాస్ నేత అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం(టిపియూఎస్) రాష్ట్ర సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26న హైదరాబాద్ ఎల్బీనగర్ లోని స్వకుల సాలి సమాజ భవనం లో నిర్వహిస్తున్నట్లు పద్మశాలి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రచ్చ గణేష్ ప్రసాద్ నేత, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంజి నాగేశ్వరరావు నేత, కార్యవర్గ సభ్యులు మీనా సురేందర్ నేత ,రాపోలు సోమేశ్వర్ నేత ,స్వర్గం జనార్ధన్ నేత, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుంది:



**ఆలేరు, జూన్ 21 (ప్రభాతవార్త):**

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, న్యాయం జరుగుతుందని ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గంధమల్ల అశోక్ అన్నారు. ఆదివారం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా దూసరి మురళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో గంధమల్ల అశోక్ మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేసిన కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మరచిపోదని అన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నాయకత్వంలో పార్టీ గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షుడు దూసరి మురళికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అరె ప్రశాంత్ , మాజీ సర్పంచ్ దూసరి ఆంజనేయులు, లింగం, ఉట్కూరి సురేష్, తదితరులు పాల్గొనారు.








## బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా మాధురి చంద్ర ఎన్నిక...

**రాజాపేట, జూన్ 21 ప్రభాతవార**



యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన బుల్లెట్ మాధురి చంద్ర రెండోసారి నియమితులైన సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు ఆదివారం శుభాకాంక్షలు తెలియజేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన మాధురి చంద్ర విద్యార్థులను ఉద్యమం వైపు చైతన్యపరిచి ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపారు. తెలంగాణ ఉద్యమ జేఏసీలో కన్వీనర్గా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉద్యమ విజయానికి విశేష కృషి చేశారు. రాజకీయ జీవితంలో మహిళా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తూ వచ్చిన ఆమె, గతంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. అనంతరం 2024లో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి సమర్థవంతంగా నిర్వహించారు. పార్టీ పట్ల నిబద్ధత, మహిళా సాధికారత కోసం చేసిన కృషి, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం, పార్టీ అభివృద్ధి కోసం చేసిన సేవలను గుర్తించిన పార్టీ నాయకత్వం ఆమెకు మరోసారి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలి బాధ్యతలు అప్పగించింది. ఇప్పటివరకు అప్పగించిన ప్రతి బాధ్యతను విజయవంతంగా నిర్వహించిన మాధురి చంద్ర కేంద్ర నాయకత్వం, రాష్ట్ర మహిళా మోర్చా నాయకత్వం, జిల్లా నాయకుల ప్రశంసలు పొందారు. భవిష్యత్తులో కూడా పార్టీ అభివృద్ధికి, మహిళల సంక్షేమానికి మరింత కృషి చేస్తారని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాధురి చంద్ర బిజెపి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు

## 28వ, సారి చైర్మన్ గా గాల్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**రాజాపేట, జూన్ 21 ప్రభాతవా**



రాజాపేట మండలం చల్లూరు అన్నదాత పాల సొసైటీ మదర్ డైరీ చైర్మన్ గా 28వసారి ఆర్కాల గాల్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో గాల్ రెడ్డిని మరోసారి చైర్మన్ గా ఎన్నుకొనగా ధ్రువీకరణ పత్రం అందజేశారు. డైరెక్టర్లు ఆడి రైతులు నాయకులు మాజీ మదర్ డైరీ డైరెక్టర్ గాల్ రెడ్డిని అభినందించి సత్కరించారు

## ఆటో కార్మికులకు దుస్తుల పంపిణీ

**తుర్కపల్లి, జూన్ 21 ప్రభాతవా ర్త**



గంధమల్ల గ్రామానికి చెందిన 25 మంది ఆటో కార్మికులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పుట్టినరోజు సందర్భంగా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొత్త రాములు, ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జింకల ఎల్లేష్ యాదవ్, చాప కిష్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు గజం వంశీ కుమార్, బర్ల అశోక్, ఆంజనేయులు ,సాగర్, ఎల్లేష్ పాల్గొన్నారు

## ఎక్సైజ్ అధికారుల విస్తృత దాడులు

**650 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**

**తుంగతుర్తి. జూన్ 21. ప్రభాతవార్త**

తుంగతుర్తి అర్వపల్లి మండలాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి పది లీటర్ల సారాయి స్వాధీనంతో పాటు 650 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్, అధికారులు తెలిపారు, ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ శ్రీ హరికిరణ్ గారి ఆదేశాలానుసారం ఎస్ టి ఎఫ్ టీమ్, సూర్యాపేట టీమ్ మరియు తుంగతుర్తి టీమ్‌లు సంయుక్తంగా జజిరెడ్డిగూడెం మరియు తుంగతుర్తి మండలాలలోని రాజన్న తాండా, అన్నారం, మేడిబాయి తాండా, మర్రిబాయి తాండా మరియు కొమ్మాల గ్రామాలలో విస్తృతంగ దాడులు నిర్వహించడం జరిగిందన్నారు



ఈ దాడులలో 10 లీటర్ల ఐ.డి. (సారా) ను స్వాధీనం చేసుకోవడం జరిగినది మరియు 650 లీటర్ల బెల్లం పానకం అక్కడికక్కడే ధ్వంసం చేయడం జరిగిందన్నారు ఈ సందర్భంగా మొత్తం 4 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు

## సూర్యాపేట వార్త



# మంత్రుల పర్యటనలను జయప్రదం చేయాలి

**ఎమ్మెల్యే మందుల సామేలు**

**తుంగతుర్తి. జూన్ 21. ప్రభాతవార్త**

నియోజకవర్గం లో ఈనెల 22న 24న మంత్రులు పర్యటించనున్నారని వారి పర్యటనలను జయప్రదం చేయాలని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు, ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ల పర్యటనలను విజయవంతం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని అన్నారు జూన్ 22న నాగారం మండలం పణిగిరి గ్రామంలో రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక మరియు పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించనున్నారని తెలిపారు. అలాగే జూన్ 24న నూతనకల్ మండలంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పర్యటన కార్యక్రమం ఉన్నందున వాటిని విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందన్నారు. ఈ పర్యటనలకు సంబంధించిన ఏర్పాట్లు, జన సమీకరణ, సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై నాయకులతో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభను చారిత్రాత్మక విజయం గా నిలపాలని, అందుకోసం ప్రతి గ్రామం నుంచి భారీ సంఖ్యలో ప్రజలను తరలించేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సభకు కనీసం ఐదు వేల మందికి తగ్గకుండా ప్రజలను సమీకరించడానికి కార్యచరణ రూపొందించాలని నాయకులకు సూచించారు.



ఈ పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని తెలియజేస్తూ, ప్రతి కార్యకర్త కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును గ్రామ స్థాయిలోకి తీసుకెళ్లేలా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ కార్యక్రమాల విజయవంతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని కోరారు. అంతకుముందు ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, గిరిధర్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు రేగటి రవి, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక ప్రశాంత

**తుంగతుర్తి. జూన్ 21. ప్రభాతవార్త**



మానసిక ప్రశాంతత లభిస్తుందని తుంగతుర్తి సీఐ ఉపేందర్ రావు, ఎస్ఐ క్రాంతికుమార్ అన్నారు. ఆదివారం తుంగతుర్తిలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సిబ్బందితో యోగా అభ్యాసకుడు గోపాల్ రావు ఆసనాలు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి దైనందిన జీవితంలో యోగా భాగం కావాలన్నారు. యోగా సాధనతో అనేక శారీరక రుగ్మతలు దూరం అవుతాయని, యోగా వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత యోగాతో చెడు అలవాట్లకు దూరం కావచ్చని యోగ అభ్యాసం వల్ల శారీరకంగా ఎన్నో ప్రయోజనాలు మానసికంగా పరిపక్వత పొందడానికి అవకాశాలు ఉన్నాయని వారన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు

## రైతులకు రైతు భరోస ఇవ్వలేని ప్రభుత్వం

**తుంగతుర్తి. జూన్ 21. ప్రభాతవార్త**



ప్రభుత్వం రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా తక్షణమే అందించాలని బి ఆర్ ఎస్ నేత మట్టిపల్లి వెంకట్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆయన ఆదివారం మండల కేంద్రం లో విలేకరులు సమావేశం లో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి రైతులంటే ఎందుకు ఇంత చిన్న చూపని , రైతుల కు యాసంగి రైతు భరోసా ఇవ్వక పోగా నేడు వానాకాలం రైతులు నార్లు పోసి రైతు భరోసా కోసం ఎదురు చూస్తున్నారని గతం లో 2నెలల్లో రైతులకు మొత్తం రైతు భరోసా ఇస్తానని మోసం చేశాడని .నేడు వానాకాలం సాగు మొదలవుతున్న రైతులను పట్టించుకోక పోవడం రైతుల పై ముఖ్యమంత్రికి ,ప్రభుత్వానికి ఎంత చిత్త శుద్ధి ఉన్నదో అర్థమవుతున్నది ఆయన ఎద్దేవ చేశారు ., ఈ ప్రభుత్వానికి రైతులన్నా రైతులకు పెట్టుబడి ఇవ్వాలన్న ఎందుకు ఇంత కోపం అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో కి వచ్చినప్పటి నుండి మూడు సార్లు రైతు భరోసా ఎగ్గొటిందని ఆయన ఆరోపించారు. తక్షణమే రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వాలని లేక పోతే రైతులు ప్రభుత్వానికి , ముఖ్యమంత్రికి తగిన బుద్ధి చెపుతారని ఆయన హెచ్చరించారు.

## రాష్ట్ర సాధన కోసం అవిరళ కృషి చేసిన మహనీయుడు జయశంకర్ సార్

**తుంగతుర్తి . జూన్ 21.. ప్రభాతవార్త**



సిద్ధాంత కర్త అమరజీవి ఆచార్య జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆదివారం పార్టీ కార్యాలయం లో జయశంకర్ సార్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగానివాళి అర్పించిన బి ఆర్ ఎస్ నాయకులు. 1969 నుండి నేటి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు అవిరళ కృషి చేసిన మహనీయుడు సిద్ధాంత కర్త ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. వారియొక్క త్యాగాలను. కృషిని భవిష్యత్ తరాలకు తెలియ చేయాల్సిన భాధ్యత మనందరిమీద ఉందని అన్నారు..గుండగాని రాములు గౌడ్, మండలనాయకులు గోపగాని రమేష్, బొంకూరి మల్లేష్,పట్టణ అధ్యక్షులు గోపగాని శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ వీరోజీ ,వెంకటేష్, గోపగాని వెంకన్న ,సాయికిరణ్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**బొమ్మలరామారం జూన్ 21 ప్రభాతవార్త**



: అంతర్జాతీయ యోగా దినోత్స వం మండలంలోని జలాల్ పూర్, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో ఆదివారం అంతర్జాతీయ యోగ దినోత్స వ వేడుకలు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నరికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల యోగ ప్రదర్శన అందరినీ ఆకట్టుకొన్నాయి. వివిధ రకాల నృత్యాలతో విద్యార్థులు చేసిన డాన్సులు చూపరులను ఆకర్షించాయి. శివతాండవ నృత్యం, స్టార్ ఫార్మషన్, పద్మం ఫార్మషన్ సూర్య నమస్కారాలు వీక్షకులకు ఆకట్టుకున్నాయి . అనంతరం జరిగిన సభలో యోగ ఔన్నత్యం గురించి పాఠశాల ప్రధా నోపాధ్యాయులు నరికొండ శ్రీనివాస్ రాజు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది లక్ష్మి, జ్యోతి లు ఉపాధ్యాయులు రాజకుమార్ స్వామి అశోక్ మంజుల శ్రీశైలం లక్ష్మమ్మ శ్రీలత పద్మావతి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 21**

: హాలియా మున్సిపాలిటీలో యోగ దినోత్సవ సందర్భంగా యోగా వేడుకలు కృష్ణవేణి పాఠశాలలో ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా హాలియా మున్సిపాలిటీ 5 వార్డు కౌన్సిలర్ చిట్టిపోలు శ్రీదేవి కరుణసాగర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మానవ జీవితంలో ప్రతి ఒక్కరికి యోగా చాలా అవసరం అని అన్నారు. మరియు కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మన ఆరోగ్యం చాలా హెల్తీగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగ గురూజీ జానీ, సైదయ్య, చిట్టిపోలు యాదగిరి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ పేలపూడి బాలకృష్ణ, చలమల వెంకటరెడ్డి, తడకమళ్ళ శ్రీనివాస్,గుర్రం ప్రభాకర్ రెడ్డి, గుర్రం సత్యనారాయణ రెడ్డి, ప్రముఖులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవాలి

**సూర్యాపేట రూరల్,జూన్ 21( ప్రభాతవార్త)**



:ఆధ్యాత్మికతతో గ్రామాల్లో ప్రశాంత వాతావరణ నెలకొంట ుందని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు ఆదివారం మండల పరిధిలోని కాసరబాద గ్రామంలో బొడ్రాయి, శ్రీ సీతారామస్వామి, లక్ష్మీ తిరుపతమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు సమన్వయంతో శాంతియుతంగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ముందుగా నిర్వాహకులు, అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోతి గోపాల్ రెడ్డి, గోపగాని వెంకటనారాయణ గౌడ్, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ బంటు నాగమ్మ సైదులు, సంకరమద్ది రమణారెడ్డి, మాజీ సర్పంచ్ లు రేణుక నరేష్, మల్సూర్ నాయకులు ముదిరెడ్డి సంతోష్ రెడ్డి, చింతల పాటి భరత్ తదితరులు పాల్గొన్నారు

## కారు స్కూటీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**వలిగొండ జూన్ 21 ప్రభాతవార్త:**

కారు స్కూటీ ఢీకొని వ్యక్తికి తీరగాయలైన ఘటన మండలంలోని నాగారం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నాగారం గ్రామానికి చెందిన అవనగంటి మహేష్ సొంత పని నిమిత్తం నాగారం గ్రామం నుండి స్కూటీపై వలిగొండ వెళుతున్న క్రమంలో దుర్గమ్మ గుడి సమీపంలో భువనగిరి నుండి చిట్యాల కు వెళుతున్న కారు స్కూటీని బలంగా ఢీకొట్టడంతో మహేష్ రెండు కాళ్లు విరగడంతో ప్రైవేటు వాహనంలో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పదమ చికిత్స నిర్వహించగా పరిస్థితి విషమంగా ఉండడంతో అటు నుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు

## అమీర్‌అలి ఫౌండేషన్ సేవ కార్యక్రమాలకి బెస్ట్ సర్వీస్2026 అవార్డు

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 21:**



యాదాద్రి జిల్లా పాటిమట్ల గ్రామంలో డా. కురుమేటి నవీన్ స్థాపించిన మాతృదేవోభవ, పితృదేవోభవ సేవ సంస్థ ఆధ్వర్యంలో రేండు తెలుగు రాష్ట్రల్లో నిస్వార్ధ సేవకులు రక్తదాతలని గుర్తించి బెస్ట్ సర్వీస్ 2026 అవార్డ్స్ కి అందించటం జరిగింది. నల్గొండ, మిర్యాలగూడ, హాలియా పట్టణంలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహించడం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేయడంలో ముందుండే అమీర్‌అలి ఫౌండేషన్ వ్యవస్థాపకులు హౌస్ పెయింటర్ అమీర్‌అలి ని బెస్ట్ సర్వీస్ 2026 అవార్డు తో సన్మానించారు. ఈ సందర్భంగా అమీర్‌అలి మాట్లాడుతూ సాటిమనిషిని అదుకునె సేవా దృక్పధం ఉన్న ప్రతి ఒక్కరికి అంకితం నిస్వార్ధ సేవ చేయడంలో ఉండే ఆత్మ సంతృప్తి చాల గొప్పదనీ అమీర్‌అలి ఫౌండేషన్ సభ్యులు సమాజసేవలో ఎల్లప్పుడూ ముందుంటారనీ చేసే సహాయం చిన్నదే కావొచ్చు చెయ్యాలనే సంకల్పం గొప్పదన్నారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గోన్న హన్మకొండ సి.ఐ కాశీరాం బానోతు, జనయేత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. మునిర్ అహ్మద్ షరీఫ్, 305 సార్లు రక్తదానం ప్లేటిలెట్స్ ఇచ్చిన గోపరాజు శ్రీనివాసరావు, రామ్ దాస్ వెంకట టంగుటూరి పాల్గొన్నారు

## బ్యాడ్మింటన్ రాష్ట్రస్థాయి విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే



**మిర్యాలగూడ, జూన్ 21 ప్రభాతవార్త,**

ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతతో విశేష కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. మిర్యాలగూడ పట్నంలోని క్లియో స్పోర్ట్స్ అరేనాలో బ్యాడ్మింటన్ మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ప్రశాంత్, నవీన్ కుమార్, బాల్ శెట్టి మధుబాబుగౌడ్ ల నేతృత్వంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్2026 పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. రాష్ట్రస్థాయి పోటీల విజేతలకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ బహుమతులను అందజేశారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలన్నారు..ఈ కార్యక్రమంలోబ్యాడ్మింటన్ జిల్లా కోచ్ రామకృష్ణ, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ అంజయ్య,అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ శ్రీనివాస్, ఆన్సర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.




## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకే మా పోరాటం

### మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 21:**

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకే మా పోరాటమని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా హాలియా పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భగత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని, నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ ప్రజల గుండెల్లో ఉద్యమ స్ఫూర్తి నింపిన ఆచార్యుడు అని కలలు కన్న బంగారు తెలంగాణ నిర్మాణం కోసం కేసీఆర్ నాయకత్వంలో మేమంతా పని చేస్తున్నాం అని అన్నారు. కార్యక్రమంలో ఎడవల్లి మహేందర్ రెడ్డి వడ్ర వెంకట్ రెడ్డి వడ్డే సతీష్ రెడ్డి సురభి రాంబాబు శ్రీనివాస్ పిడి గమ్ నాగ య్య చిట్టి పోలు శ్రీనివాస్ నల్లగొండ సుధాకర్ దూరపల్లి వెంకన్న చేగొండి కృష్ణ యాదవ్ పిల్లి వెంకట్ యాదవ్ ఎల్లయ్య నరసింహ కార్యకర్తలు,,యువజన విభాగం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగ తోనే మానసిక ప్రశాంతత



**మోతె, జూన్ 21 ప్రభాత వార్త.**

..యోగ తోనే మానసిక ప్రశాంతత కలుగుతందని స్థానిక ఎస్సై అజయ్ కుమార్ అన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల పోలీస్ స్టేషన్‌లో ఆదివారం పోలీసు అధికారులు, సిబ్బంది యోగా సాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ యోగా వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణ, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కుడ్గా భూముల వేలానికి వ్యతిరేకంగా బీజేపీ ముట్టడి

**జూన్ 21, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్:**



ఆదాయం కోసం అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం కాంగ్రెస్ పాలనకు సిగ్గుచేటు అని బీజేపీ రాష్ట్ర నాయకురాలు రావు పద్మ రెడ్డి అన్నారు. ప్రభుత్వ కుడా భూముల వేలం నోటిఫికేషన్‌ను రద్దు చేయకుంటే పోరాటం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వరంగల్ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ( కుడా ) పరిధిలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూములను, ముఖ్యంగా ఇటీవల "కుడ్గా విడుదల చేసిన వేలం నోటిఫికేషన్‌లోని హనుమకొండ బాలసముద్రం ప్రైమ్ కమర్షియల్ ప్లాట్లను వేలం వేయాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ వేలం పాటను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు హనుమకొండలోని "కుడ్గా కార్యాలయాన్ని ముట్టడించారు. కుడా కార్యాలయంలోకి వెళ్తున్న బీజేపీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత, తోపులాట చోటుచేసుకుంది. పోలీసుల అతి ఉత్సాహం మరియు తోపులాట కారణంగా పలువురు బీజేపీ కార్యకర్తల బట్టలు చినిగిపోయాయి. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాయడంపై నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ ఆదాయం సమకూర్చుకోవాలని చూడడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి, వేలం పాటల ద్వారా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. హనుమకొండ నడిబొడ్డున ఉన్న విలువైన భూముల వేలం వ్యవహారానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఈ వేలం నోటిఫికేషన్‌ను రద్దు చేయకపోతే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ భారీ ముట్టడి కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నేతలు చాడ స్వాతి రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు కందగట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు సంద్ర మధు, తోపుచెర్ల అర్చన, రత్నా లక్ష్మి, జరీనా, ఆకుల శ్రీకాంత్, కూతురు రాజు, బొమ్మసాని అనిల్, కేతిపెల్లి సంపత్ రెడ్డి, అరణ్య రెడ్డి, కొండెం రవీంద్ర రెడ్డి, అలాగే డివిజన్ నాయకులు కళ్యాణ్, ఉడుతల మురళి, ఆడెపు రాజు, ప్రసాద్, శ్రీకాంత్, రేణుకుంట్ల కల్యాణ్, శ్రావణ్, మహేందర్ పటేల్, మంతూర్తి శ్రీకాంత్ యాదవ్, బీజేపీ ముఖ్య నాయకులు డి.అమర్నాథ్ రెడ్డి, మామిడాల నరేందర్, కాయిత రాజ్ కుమార్, పిట్టల రమేష్, బండి భాస్కర్, అనిల్, కవిత, తులసి, స్వర్ణ తదితర నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని నిరసన తెలిపారు

## నిరుపేదల గుడిసెలు కూల్చివేయడం సరికాదు

**జూన్ 21, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్:**

సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా )ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవిహనుమకొండ జిల్లా గుండ్ల సింగారంలో నిరుపేదలు ఏర్పాటు చేసుకున్న గుడిసెలను కూల్చడం సరికాదని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. గత ఐదేళ్ళుగా నివాసం ఉంటున్న 350 కుటుంబాల పేదలను నిరాశ్రయులు చేసి వేల రూపాయలను నష్టపరిచిన ప్రభుత్వ చర్య దుర్మార్గపూరితమని వారు ఆ ప్రకటన లో అగ్రహం వ్యక్తంచేశారు. హనుమకొండ జిల్లా గుండ్ల సింగారంలో శనివారం ఉదయం పోలీసులు, అధికారులు వందలాది మంది పేదల గుడిసెలను కూల్చి వేశారని, దీంతో గుండ్ల సింగారంలో రోజంతా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయన్నారు. శనివారం ఉదయం 5 గంటలకు హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది సుమారు 200 మంది పోలీసుల బందోబస్తుతో గుడిసెల తొలగింపు ప్రక్రియ చేపట్టటం నిరుపేదల ఏడుపులు, పెడబొబ్బెలతో యుద్ధ వాతావరణం నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు, గుడిసె వాసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా తమకు కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని, అడ్డుకుంటే లీగల్ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు హెచ్చరించటం, గుడిసె వాసులు. నిన్న ఉ.4 గం.కే అధికారులు రాగా పిల్లలు ఉన్నారని చెప్పినా వినిపించుకోలేదని, మహిళలం అని చూడకుండా నెట్టివేయటం ప్రజా పరిపాలన అంటే ఇదేనా ? అని అన్నారు . పేదలు ఇంట్లో ఉండగానే రేకులు కూలగొట్టడం, ఇండ్లను నేలమట్టం చేయటం చుసిన పేదలు మమ్మల్ని ఇక్కడే చంపండి.. కదిలేదు లేదుఖి అంటూ చేసిన ఆర్తనాదాలు, ఆవేదన అచినన్నా సమాధానం ఎవరు చెప్తారని అన్నారు.తమ గుడిసెలను కూల్చి వేసినా తాము వవాసులందరికీ పట్టాలు ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ కమిటీ కోరుతుంది.

## అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించిన కే. శ్రీరామ్‌అభినందించిన ఎమ్మెల్యే నాయిని

**జూన్ 21, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్:**

బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఈ నెల 10 నుంచి 14 వరకు నిర్వహించిన ఐహెచ్ఎఫ్ పురుషుల యూత్/జూనియర్ ట్రోఫీ – ఆసియా జోన్2 హ్యాండ్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి స్వర్ణ పతకం సాధించిన కే. శ్రీరామ్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీరామ్‌ను కలిసి శాలువాతో సత్కరించిన ఎమ్మెల్యే, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి దేశానికి గౌరవం తీసుకురావడంతో పాటు వరంగల్ నగరానికి ఖండాంతర స్థాయిలో గుర్తింపు తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు. క్రీడాకారులు తమ కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని శ్రీరామ్ నిరూపించారని ఎమ్మెల్యే అన్నారు. భవిష్య అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందని, ప్రదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు,కోచ్ విష్ణు,మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు ,పోతుల శ్రీమాన్ ,నాయకులు అజీజ్ ఉల్లా,అంకుస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా నేతలను ఊరిస్తున్న మూడో మంత్రి పదవి

**నెలాఖరులోగా క్యాబినెట్ విస్తరణకు సంకేతాలు.. ఆశావహుల్లో పెరుగుతున్న ఉత్కంఠ రాజగోపాల్ రెడ్డి గట్టి ప్రయత్నాలు.. సామాజిక సమీకరణాల్లో బీర్ల ఐలయ్య, బాలునాయక్ పేర్లుఉమ్మడి నల్గొండ జిల్లాకు మరో మంత్రి పదవి దక్కుతుందా..?**

**యాద్రిభువనగిరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

:రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రోజురోజుకూ పెరుగుతున్న వేళ ఉమ్మడి నల్గొండ జిల్లా రాజకీయాలు మరోసారి కీలక మలుపు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లకు చేరువవుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు ఖాళీగా ఉన్న మంత్రి పదవులను భర్తీ చేసేందుకు అధిష్ఠానం కసరత్తు ప్రారంభించినట్లు సమాచారం. ఈ నెలాఖరులోగా లేదా జూలై మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలున్నాయనే ప్రచారం నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఆశావహ నేతలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో ఉమ్మడి నల్గొండ జిల్లాకు ఇద్దరు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న బలం, అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీకి లభించిన భారీ విజయాలను దృష్టిలో ఉంచుకుని జిల్లాకు మరో మంత్రి పదవి ఇవ్వాలని పార్టీ శ్రేణులు బలంగా కోరుతున్నాయి. జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు కూడా ఇదే అభిప్రాయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. తెలంగాణ రాజకీయాల్లో ఉమ్మడి నల్గొండ జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. తెలంగాణ ఉద్యమం నుంచి కాంగ్రెస్ పార్టీ పునరుద్ధరణ వరకు ప్రతి దశలోనూ ఈ జిల్లా కీలక పాత్ర పోషించింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కూడా ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ప్రజల మద్దతు కీలకమైందనే అభిప్రాయం పార్టీ నాయకత్వంలో ఉంది. అందుకే ఈసారి మంత్రి పదవుల కేటాయింపులో జిల్లాకు మరింత ప్రాధాన్యత లభించే అవకాశాలున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రి పదవి రేసులో భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు అత్యంత బలంగా వినిపిస్తోంది. తెలంగాణ రాజకీయాల్లో దూకుడు నాయకుడిగా పేరుగాంచిన ఆయన గత కొన్నేళ్లుగా రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ముందు నుంచి పార్టీ తరఫున ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్న ఆయన, ఎన్నికల సమయంలో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. పార్టీకి తిరిగి చేరిన తర్వాత కాంగ్రెస్ బలోపేతానికి చేసిన కృషిని అధిష్ఠానం గుర్తిస్తుందనే నమ్మకంతో ఆయన వర్గీయులు ఉన్నారు. అదేవిధంగా కోమటిరెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రాధాన్యత కూడా రాజకీయంగా చర్చకు వస్తోంది. అయితే ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు నేతలకు ఒకేసారి అధిక ప్రాధాన్యత ఇవ్వడంపై పార్టీ అధిష్ఠానం ఎలా స్పందిస్తుందనే అంశం కూడా ఆసక్తికరంగా మారింది. అయినప్పటికీ తన రాజకీయ అనుభవం, పార్టీకి చేసిన సేవలు, జిల్లాలో తన ప్రభావం ఆధారంగా మంత్రి పదవి కోసం రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇదే సమయంలో కాంగ్రెస్ అధిష్ఠానం సామాజిక సమీకరణాలకు పెద్దపీట వేయవచ్చనే సంకేతాలు కూడా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్లు రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న నేపథ్యంలో మంత్రి పదవుల కేటాయింపులో సామాజిక న్యాయాన్ని ప్రధాన ప్రమాణంగా తీసుకునే అవకాశముందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేరు బలంగా వినిపిస్తోంది. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి రాజకీయాల్లో ఎదిగిన ఆయన పార్టీకి కట్టుబడి పనిచేసే నాయకుడిగా గుర్తింపు పొందారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో కూడా పార్టీతోనే కొనసాగిన నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. బీసీ వర్గాలకు మంత్రి పదవిలో మరింత ప్రాతినిధ్యం ఇవ్వాలనే నిర్ణయం తీసుకుంటే ఐలయ్యకు అవకాశం లభించే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా యాదాద్రిభువనగిరి జిల్లాలో బీసీ ఓటు బ్యాంకును మరింత బలోపేతం చేయాలనే ఆలోచన ఉంటే ఆయన పేరు ముందంజలో ఉండవచ్చని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ పేరు కూడా మంత్రి పదవి రేసులో ప్రాధాన్యత సంతరించుకుంది. గిరిజన ప్రాంతాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయనకు ఎస్టీ వర్గాల్లో మంచి ఆదరణ ఉంది. గిరిజన సమస్యలపై అసెంబ్లీలో గళం వినిపిస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందిన బాలునాయక్‌కు ఎస్టీ కోటాలో అవకాశం కల్పించవచ్చనే చర్చ జరుగుతోంది. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే వ్యూహంతో అధిష్ఠానం ముందుకు వెళితే ఆయన పేరు పరిశీలనలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా క్యాబినెట్‌లో చోటు కోసం డజన్ల కొద్దీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు ప్రయత్నాలు చేస్తుండటంతో అధిష్ఠానం ముందున్న సమీకరణాలు క్లిష్టంగా మారాయి. ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ, హైదరాబాద్ పరిసర ప్రాంతాలు, సామాజిక వర్గాల ప్రాతినిధ్యం, మహిళలకు అవకాశాలు, పార్టీ విధేయత, భవిష్యత్ ఎన్నికల అవసరాలు వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకుని మంత్రి పదవుల పంపిణీ జరగనుంది. ఇక ఉమ్మడి నల్గొండ జిల్లాలో మంత్రి పదవి ఎవరికి దక్కినా అది జిల్లా రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపడం ఖాయమని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మంత్రి పదవి దక్కిన నేతకు జిల్లాలో రాజకీయంగా మరింత బలం పెరగడంతో పాటు భవిష్యత్ ఎన్నికల్లో కూడా ప్రభావం చూపే అవకాశముంది. అదే సమయంలో జిల్లాలోని ఇతర ఆశావహ నేతల రాజకీయ భవిష్యత్తుపై కూడా ఈ నిర్ణయం ప్రభావం చూపనుంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి అధికారిక ప్రకటన ఇంకా వెలువడకపోయినా కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా జరుగుతున్న చర్చలు, నాయకుల ఢిల్లీ పర్యటనలు, సామాజిక సమీకరణాలపై జరుగుతున్న కసరత్తు చూస్తుంటే త్వరలోనే కీలక నిర్ణయం వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రస్తుతం మూడో మంత్రి ఎవరూ? అన్న ప్రశ్న రాజకీయ వర్గాల్లోనే కాకుండా ప్రజల్లోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది. మంత్రి పదవి రాజగోపాల్ రెడ్డిని వరించనుందా? లేక సామాజిక సమీకరణాల నేపథ్యంలో బీర్ల ఐలయ్య లేదా బాలునాయక్‌కు అవకాశం దక్కనుందా? అన్నది తేలాలంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

## శిష్యులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే గురువు కు అసలైన విలువ

**విశ్రాంత ఉపాధ్యాయులు ఘనంగా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ ఆత్మీయ సమ్మేళనం....**

**బొమ్మలరామారం జూన్ 21 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20002001 లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు నేటి సంవత్సరానికి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకను పూర్వ విద్యార్థులు ఆదివారం మండలంలోని రంగాపూర్ గ్రామ శివారులో ఉన్న ఓం శివ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు తమకు విద్య నేర్పిన గురువులకు ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ, సరస్వతి మాత చిత్ర పటాలకు పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఒకరినొకరు తమ జీవిత అనుభవాలు పాఠశాల స్థాయి నాటి జ్ఞాపకాలను వేదిక నుంచి పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులకు తమ పిల్లలకు సంస్కృతి సంప్రదాయాలను నేర్పించాలన్నారు. ఎన్ని అవరోధాలు వచ్చినా చదువు విషయంలో ఎవరు కూడా వెనకడుగు వేయవద్దన్నారు. చదివే అన్నింటికీ మూలాధారమని పేర్కొన్నారు. గురువులకి తమ శిష్యులు ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడే గురువు కు అసలైన విలువ ఇచ్చినట్టు అని అభివర్ణించారు. తమ విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి, దశరథ ,అంజయ్య, రాజయ్య, శేఖర్, శ్యామ్ సుందర్ మరియు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకే మా పోరాటం

**మాజీ ఎమ్మెల్యే నోముల భగత్**

**హాలియా, ప్రభాతవార్త, జూన్ 21:**

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకే మా పోరాటమని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా హాలియా పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భగత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని, నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ ప్రజల గుండెల్లో ఉద్యమ స్ఫూర్తి నింపిన ఆచార్యుడు అని కలలు కన్న బంగారు తెలంగాణ నిర్మాణం కోసం కేసీఆర్ నాయకత్వంలో మేమంతా పని చేస్తున్నాం అని అన్నారు. కార్యక్రమంలో ఎడవల్లి మహేందర్ రెడ్డి వర్ర వెంకట్ రెడ్డి వడ్డే సతీష్ రెడ్డి సురభి రాంబాబు శ్రీనివాస్ పిడి గమ్ నాగ య్య చిట్టి పోలు శ్రీనివాస్ నల్లగొండ సుధాకర్ దూరపల్లి వెంకన్న చేగొండి కృష్ణ యాదవ్ పిల్లి వెంకట్ యాదవ్ ఎల్లయ్య నరసింహ కార్యకర్తలు,,యువజన విభాగం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగ సాధనతో శారీరక, మానసిక వికాసం

**చిట్యాల రూరల్, జూన్ 21, ప్రభాతవార్త**

:యోగా సాధన ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం, ఏకాగ్రత పెంపొందుతాయని ఏపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గరిషె అంజయ్య అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు బొడిగె శివకుమార్ (నమఃశివాయ)తో కలిసి విద్యార్థులకు ధ్యానం చేయించి వివిధ యోగాసనాలు సాధన చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పిల్లలు చదువుతో పాటు ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిరోజూ కొంత సమయం యోగా సాధనకు కేటాయించడం ద్వారా శరీరం ఆరోగ్యంగా ఉండటంతో పాటు మనస్సు ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. యోగా సాధన వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, క్రమశిక్షణ పెరిగి విద్యాభ్యాసంలో మెరుగైన ఫలితాలు సాధించగలరన్నారు. అలాగే మొబైల్ ఫోన్లు, టెలివిజన్‌లకు ఎక్కువ సమయం కేటాయించడం వల్ల కలిగే దుష్ప్రభావాలను యోగా ద్వారా అధిగమించవచ్చన్నారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని, అది సంపూర్ణ ఆరోగ్యానికి మార్గమని వివరించారు. ఉపాధ్యాయుడు శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజూ యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వం పెరగడంతో పాటు మానసిక ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. చిన్న వయస్సు నుంచే యోగాను అలవాటు చేసుకోవడం వల్ల భవిష్యత్తులో ఆరోగ్యవంతమైన జీవనశైలిని కొనసాగించగలరని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు యోగాసనాలు, ప్రాణాయామాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు యోగా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు యోగాను తమ నిత్య జీవితంలో భాగంగా చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## యోగ తోనే మానసిక ప్రశాంతత

**మోతె, జూన్ 21 ప్రభాత వార్త.**

..యోగ తోనే మానసిక ప్రశాంతత కలుగుతందని స్థానిక ఎస్సై అజయ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని మండల పోలీస్ స్టేషన్‌లో ఆదివారం పోలీసు అధికారులు, సిబ్బంది యోగా సాధన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ యోగా వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణ, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయం యోగాకు కేటాయించడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## రెండు బీటీ రోడ్లకు ఆమోదం



**బచ్చన్నపేట, జూన్ 21 ప్రభాతవార్త :**

సర్పంచ్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో భాగంగా ఆలీంపూర్-హనుమాన్‌పేట, నాగిరెడ్డిపల్లి-వీరన్నపేట గ్రామాలమధ్య బీటీ రోడ్ల నిర్మాణానికి చర్యలు ప్రారంభించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గ్రామాల అభివృద్ధి ప్రజల రవాణా సౌకర్యాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తూ రెండు రహదారుల నిర్మాణానికి సంబంధించి మండల ఇంజనీర్ ద్వారా అంచనా వ్యయ ప్రతిపాదనలు సిద్ధం చేయించామని తెలిపారు. అనంతరం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆమోదం పొందినట్లు వెల్లడించారు. ఈరోడ్ల నిర్మాణం పూర్తయితే గ్రామాలమధ్య రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు విద్యార్థులు, రైతులు, ప్రజలకు ఎంతోప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని దశలవారీగా అమలుచేస్తూ గ్రామాభివృద్ధికి కాంగ్రెస్‌పార్టీ కట్టుబడి ఉందని నాయకులు స్పష్టంచేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు ఐరుగుప్రకాష్, మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పాండవుల కమలాకర్, తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, మునిగడప ఇంద్రయ్య, మంగోలు తిరుపతి, బాబు, మామిడాల పరశురాములు పాల్గొన్నారు.

## కాళికామాత వైన్స్‌లో చోరీ..

**బచ్చన్నపేట, జూన్ 21 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట-ఆలేరు ప్రధాన రహదారిపై ఉన్న కాళికామాత వైన్స్‌లో శనివారం అర్ధరాత్రి జరిగిన చోరీలో నగదుతోపాటు మద్యంబాటిళ్ళ ఎత్తుకెళ్లారు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల మేరకు... బచ్చన్నపేట-ఆలేరు ప్రధాన రహదారిపై ఉన్న కాళికామాత వైన్స్‌లోకి గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి కౌంటర్‌లో ఉన్న సుమారు రూ.30వేల నగదును



అపహరించారని, అనంతరం షాపులోఉన్న రెండు మద్యం బాటిళ్లను కూడా తీసుకెళ్లినట్లు తెలిపారు. వైన్స్ యాజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. సంఘటన స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తూ నిందితుల గుర్తింపుకోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**బచ్చన్నపేట, జూన్ 21 ప్రభాతవార్త :**

బచ్చన్నపేటలోని కేజీబీవీ పాఠశాల ప్రభుత్వ హైస్కూల్‌లో శనివారం యోగా ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పీఈటీ మమత, జ్యోతి, సంధ్యతో పాటు నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారని స్పెషల్ ఆఫీసర్ గీత తెలిపారు. యోగాద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతిఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని ఆమె సూచించారు. బచ్చన్నపేట ప్రభుత్వ హైస్కూల్‌లో ఉదయం 5గంటల నుంచి 7గంటల వరకు కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్సీ) నిర్వాహకులు రాపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో యోగాదినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ అలవాల నర్సింగారావు మాట్లాడుతూ యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన సంపద అన్నారు. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెండెం నగేష్, వెల్దుర్తి శ్రీనివాస్, ఎక్కడదేవి సిద్ధులు, గంగరబోయిన సుభాష్, వెంకటేశం పంతులు, బొమ్మ నర్సింలు, కుసుమాకర్ యోగాసనాలు ప్రదర్శించారు.

## ఐలయ్య పై ప్రతిపక్షాల నిందలు మానుకోవాలి

**రాజాపేట జూన్ 21 ప్రభాతవార్త**

ఆలేరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు నిందలు మోపుతున్నారని రాజాపేట మండల కాంగ్రెస్ నాయకులు, పారుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడు. ఆలేరును సస్యశ్యామలంగా దిద్దుతున్న ఐలన్నను చూసి ప్రజ ఆధారణ చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయని అన్ని అబద్ధాల మాటలతో నిడంబరమైన పదాలు ఓర్వలేక బదనాం చేస్తున్నారని అన్నారు. ప్రజలు అన్ని చూస్తున్నారని రాబోయే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి ఐలన్నను లక్ష మెజార్టీతో గెలిపించడం ఖాయమని, ఐలన్న మంత్రి కావడం ఖాయం అని అన్నారు ఇలాంటి అబాండాలు మళ్లీ ఒకసారి మీద వేస్తే పెద్ద ఎత్తున ప్రజలతో కలిసి బుద్ధి చెప్పిస్తామని హెచ్చరించారు.

## మృతురాలి కుటుంబానికి సర్పంచ్ సాయం

**రాజాపేట జూన్ 21 ప్రభాతవార్త**

రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో ఇటీవల మరణించిన కొత్తపల్లి బుచ్చమ్మ కుటుంబానికి బేగంపేట గ్రామ సర్పంచ్ ఇద్దల అనుష సుమన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం ఆదివారం అందజేశారు ఈ కార్యక్రమంలో తోట సత్తయ్య, వార్డు సభ్యులు జిల్లా భాస్కర్, ప్యాట నరేష్, చిగుర్ల గణేష్, చింతగారి రమేష్, కొత్తపెల్లి ప్రసాద్, గ్రామస్తులు పాల్గొన్నారు

## సామూహిక పారాయణ

**రాజాపేట జూన్ 21 ప్రభాతవా**

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో జై శ్రీమన్నారాయణ భక్త బృందం శనివారం రాత్రి సామూహిక సహస్ర పారాయణం చేశారు. దేవత మూర్తుల ముందు కూర్చొని గోవింద నామాలు, లలిత సహస్ర పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణాలు చేశారు. ఈ కార్యక్రమంలో పుష్ప, నంగునూరు జగదవ్వ, పెంట రజిత, చామకూర అరుణ, బీర్రు భాగ్యలక్ష్మి, బోగలత తదితరులు ఉన్నారు.

## గురుకులంలో యోగా దినోత్సవ వేడుకలు

**రాజాపేట జూన్ 21 ప్రభాతవార్త**

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం రాజాపేట లోని గురుకుల విద్యాలయంలో బిజెపి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మేకల రమేష్, రాజపేట సర్పంచ్ కోయ మధు, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు సాదబోయిన బోయిన శంకర్, చల్మలపల్లి లక్ష్మణ్, మెండు భగవాన్ రెడ్డి, బూర్గు శేఖర్ రెడ్డి, సంగెం వేణు తదితరులున్నారు.

## ఘనంగా ప్రభుత్వ పాఠశాలల్లో యోగ దినోత్సవం



**అనంతగిరి జూన్ 21 ప్రభాత వార్త:**

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో యోగా ఆసనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి తల్లాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప వారసత్వమని అన్నారు. యోగాను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాకుండా శరీరం, మనస్సు, ఆత్మను సమన్వయం చేసే జీవన విధానమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పలు యోగా ఆసనాలను ప్రదర్శించారు. విద్యార్థులు యోగా పట్ల ఆసక్తిని కనబరిచారు. ఈ వేడుకల ద్వారా విద్యార్థులు యోగా యొక్క ప్రాముఖ్యతను, దాని ఆరోగ్య ప్రయోజనాలను తెలుసుకున్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**నడిగూడెం, జూన్ 21, ప్రభాతవా:**

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. ఆదివారం నడిగూడెం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో లక్ష్మి కంటి ఆస్పత్రి కోదాడ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య పరీక్షల అనంతరం కళ్ళజోడులు అవసరమైన వారికి తక్కువ ఖర్చుతో అందించినట్లు, ఆపరేషన్ అవసరం అయినవారికి కోదాడ ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు. నడిగూడెం గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన ఆస్పత్రి సిబ్బందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది రాంచందర్, మదార్, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, కారం శెట్టి యుగంధర్, పాల్గొన్నారు.

## రాజాపేటకు రద్దు చేసిన బస్సులను పునరుద్ధరించాలి

**రాజాపేట, జూన్ 21, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం కేవలం ప్రచారానికే పరిమితమైందని, గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ యాదగిరిగుట్ట-రాజాపేట మార్గంలో గతంలో నడిచిన రెండు బస్సుల్లో ఒకదాన్ని రద్దు చేయడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, బస్సుల సంఖ్యను పెంచకపోవడంతో మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు గంటల తరబడి బస్టాండ్‌లలో నిరీక్షించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రస్తుతం ఒకే బస్సు నడుస్తుండటంతో ప్రయాణికులు కిక్కిరిసిన పరిస్థితుల్లో ప్రమాదకరంగా ప్రయాణించాల్సి వస్తోందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే నిర్వహిస్తున్న ఫోన్‌ఇన్ కార్యక్రమంలో సమస్యను వివరించేందుకు పలుసార్లు ఫోన్ చేసినా స్పందన లేదని, గంటల తరబడి వేచి చూసినా ప్రజల సమస్యలు వినేందుకు సమయం కేటాయించడం లేదని ఆరోపించారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు ప్రచార కార్యక్రమాలకే పరిమితమవుతున్నారని ఎద్దేవా చేశారు. గత మూడు నెలలుగా పలుమార్లు సంబంధిత అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతులు సమర్పించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె అన్నారు. ఉచిత బస్సు పథకం పేరుతో ప్రజలను ఆకర్షించి, ఆ తరువాత సరిపడా బస్సులు నడపకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. బస్సు సౌకర్యం లేక మహిళలు, వృద్ధులు, విద్యార్థులు అధిక ఖర్చుతో ఆటోల్లో ప్రయాణించాల్సి వస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను వెంటనే గుర్తించి, యాదగిరిగుట్ట నుంచి రాజాపేటకు గతంలో ఉన్నట్లుగానే రెండు బస్సులను యథావిధిగా నడపాలని ఎడ్ల బాలలక్ష్మి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆమె హెచ్చరించారు.

# చింతగుర్తి గ్రామంలో మొహర్రం

### హాజరైన యువ నాయకురాలు షాహేలా జావేద్.

**ఖమ్మం టౌన్, జూన్ 22, ప్రభాతవార్త :**

స్థానిక నాయకులు కార్యకర్తలు మహమ్మద్ జావిద్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు, షహేలా జావేద్ మాట్లాడుతూ మొహర్రం అనేది త్యాగం, ధర్మం, న్యాయం కోసం నిలబడిన గొప్ప సందేశాన్ని గుర్తుచేసే పవిత్ర సందర్భం. సమాజంలో శాంతి, సోదరభావం, ఐక్యత ఎల్లప్పుడూ నిలవాలని కోరుకుంటూ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు



తెలిపారు. ప్రజల మధ్య ఐక్యతే మన బలం. ప్రతి పండుగను, ప్రతి సంస్కృతిని గౌరవిస్తూ ముందుకు సాగుదాం అని తెలిపారు, ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ



నాయకులు ఆలస్యం సూరయ్య , భూక్య వెంకన్న, షేక్ రజీ, సయ్యద్ గౌస్, ముక్రం ఖాన్, యశ్వంత్, తాషిఫ్ తదితరులు పాల్గొన్నారు.